# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 284 | హైదరాబాద్ | గురువారం 07-05-2026 | పేజీలు : 12 | వెల : 1.00




అకాల వర్షానికి
నలుగురు రైతులు మృతి

12లో



## హైదరాబాద్ మెట్రో ఫేజ్-IIకు
# ఆమోదం తెలపండి..

- ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉండాలి
- ఎయిర్‌పోర్ట్ - ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-III కింద చేపట్టండి
- కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి

11లో

## రైతు పోరు
# సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

- వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ రైతు సంగ్రామ సదస్సు
- కాంగ్రెస్ ప్రకటించిన రైతు డిక్లరేషన్ ఒక నయవంచన అని వెల్లడి
- రైతుల సంక్షేమం కోసం రేవంత్ ఢిల్లీ నుంచి ఒక్క పైసా కూడా తీసుకురాలేదని విమర్శ 11లో






## దీదీ మొండిపట్టు 11లో
# ఈసీ నోటిఫికేషన్

- కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్‌కు సమర్పించిన ఈసీ
- రాష్ట్రంలో అధికారికంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ
- మే 9న ప్రమాణస్వీకారం చేయాలనుకుంటున్న బీజేపీ

## సీవీడ్ ఆదాయంపై
# ఎకనమిక్ మోడల్ సిద్ధం చేయండి

- తీరప్రాంతాల్లో సముద్ర నాచు పెంపకంపై అవకాశాలు
- న్యూట్రాసిటికల్ ఉత్పత్తుల తయారీలో సీవీడ్ కీలక ముడిసరుకు
- రాష్ట్రంలో ఎస్‌హెచ్‌జీ మహిళల సీవీడ్ ఫార్మింగ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష 11లో





విజయ్‌కు షాకిచ్చిన గవర్నర్..
# ప్రభుత్వ ఏర్పాటుకు బ్రేక్

- రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన విజయ్
- మ్యాజిక్ ఫిగర్ 118కి మరో 6 సీట్లు తక్కువగా ఉన్న వైనం
- 118 మంది సభ్యుల సంతకాలు ఉంటేనే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తానన్న గవర్నర్ 11లో



## పాపికొండల యాత్ర
# నిలిపివేత

- పాపికొండల విహారయాత్రకు తాత్కాలిక విరామం
- ఈదురుగాలులు, అకాల వర్షాల కారణంగా యాత్ర నిలిపివేత
- వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత యాత్రను పునరుద్ధరిస్తామన్న అధికారులు


11లో

## ప్రజలకు ఇబ్బంది వద్దు..
# నా కాన్వాయ్‌ను ఆపండి: సీఎం

- ప్రజలను రోడ్లపై గంటల తరబడి నిలబెట్టవద్దన్న రేవంత్ రెడ్డి
- కాన్వాయ్ వెళ్లే దారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలను ఆపేసి ఇబ్బంది పెట్టవద్దన్న సీఎం
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమిషనర్లకు డీజీపీ సూచన
- కాన్వాయ్ వెళ్లే సమయంలో సింగిల్ లైన్‌గా విభజించి వాహనాలను పంపించాలన్న డీజీపీ

11లో






## మారువేషంలో సీపీ సుమతి
# పోకిరీలకు షాక్!

- ఆకతాయిల ఆగడాలు అరికట్టేందుకు సీపీ సుమతి స్పెషల్ ఆపరేషన్
- సాధారణ మహిళగా బస్టాండ్‌లో ఒంటరిగా నిలబడిన సీపీ
- ఆమెను వేధించిన సుమారు 40 మంది యువకులు
- పట్టుబడిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులే
- అందరినీ అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు

11లో

భారత శక్తి

# మాస్ తో పెట్టుకుంటే మడతే...

దేశ రాజకీయాల్లో చరిత్రలో గత రెండేళ్లు అత్యంత కీలకమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచాయి. తమ రాష్ట్రాల్లో ఎదురులేని నాయకులుగా వెలుగొందిన అగ్రనేతలు నేడు తమ సొంత గడ్డపై ఓటమి పాలయ్యారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఢిల్లీ, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. 2026లో జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు మమతా బెనర్జీ రాజకీయ జీవితంలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయాయి. ముఖ్యమంత్రిగా ఉంటూ ఆమె తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లో పరాజయం పాలయ్యారు. భారతీయ జనతాపార్టీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో ఆమె 15వేల ఓట్లకుపైగా తేడాతో ఓటమి చెందారు. ఈ ఓటమిని మమతాబెనర్జీ జీర్ణించుకోలేకపోయారు. ఇది ప్రజాతీర్పు కాదని, కేవలం లూటీ మాత్రమేనని ఆమె తీవ్ర స్థాయిలో ఆరోపించారు. గత చరిత్రను పరిశీలిస్తే 2021 ఎన్నికల్లో కూడా ఆమె నందిగ్రామ్ నియోజకవర్గంలో ఇదే సువేందు అధికారి చేతిలో ఓడిపోయారు. అయితే అప్పట్లో ఆమె పార్టీ ఘన విజయం సాధించడంతో ఆమె ముఖ్యమంత్రిగా కొసాగారు. కానీ 2026లో పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేక, బీజేపీ రాజకీయ వ్యూహాల ఒత్తిడి ఆమె పతనానికి దారి తీశాయి. దక్షిణ భారత రాజకీయాల్లో బలమైన నేతగా గుర్తింపు పొందిన ఎంకే స్టాలిన్‌కు కూడా 2026 చేదు అనుభవాన్ని మిగిల్చింది. మే 2026లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధినేత స్టాలిన్ తన నియోజకవర్గం కొలత్తూరులో ఊహించని విధంగా ఓడిపోయారు. వరుసగా మూడుసార్లు ఇక్కడి నుంచి గెలిచిన ఆయనకు ఈసారి ఓటరు మొహం చాటేశారు. టీవీకే పార్టీ అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో ఆయన 8, 795 ఓట్ల స్వల్ప తేడాతో పరాజయం పాలయ్యారు. ఈ ఓటమి స్టాలిన్‌ను, డీఎంకే శ్రేణులను తీవ్ర ఆత్మరక్షణలోకి నెట్టింది. ఒక ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం అనేది ఆ రాష్ట్రంలో మారుతున్న రాజకీయ గాలికి నిదర్శనంగా చెబుతున్నారు.గతంలో కూడా ఇలాంటి ఉద్దండులు ఓడిపోయిన చరిత్ర ఉంది. రాజకీయాల్లో అనతి కాలంలోనే అగ్రస్థానానికి చేరుకున్న అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ ఓటర్లు 2025లో షాక్ ఇచ్చారు. ఫిబ్రవి 2025లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఓటమి చెందారు. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ చేతిలో ఆయన సుమారు మూడు వేలకుపైగా ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. అధికారంలో ఉన్న వారు ఓడిపోవడం అనే ప్రక్రియ 2023 అసెంబ్లీ ఎన్నికల నుంచి ఊపందుకుంది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైంది. దీని వల్ల అప్పటి ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్(రాజస్థాన్), భూపేష్ బఘేల్(ఛత్తీస్‌గఢ్) తమ కుర్చీలను కోల్పోవాల్సి వచ్చింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. మమతా బెనర్జీ, స్టాలిన్, కేజ్రీవాల్ వంటి నాయకులు తమ సొంత నియోజకవర్గాల్లో ఓడిపోవడం అనేది కేవలం వ్యక్తిగత ఓటమి కాదు. పశ్చిమ బెంగాల్‌లోనని కీలకమైన నియోజకవర్గం భవానీపూర్‌లో హోరాహోరీ పోరు ముగిసింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి, మమతా బెనర్జీని 15,114 ఓట్ల తేడాతో ఓడించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో భవానీపూర్ నియోజకవర్గం ఆరంభం నుంచే అందరి దృష్టిని ఆకర్షించింది. యాదృచ్ఛికంగా, భవానీపూర్‌తో పాటు నందిగ్రామ్‌లో కూడా సువేందు అధికారి 9000కుపైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ ఓటమి తృణమూల్‌కు, ముఖ్యంగా మమతాబెనర్జీకి బిగ్ షాక్ అనే చెప్పాలి. ఈసారి బెంగాల్‌లో కాషాయ తుపాను సంచలనాలు నమోదు చేసింది. చాలా జిల్లాల్లో కమలా పువ్వులు వికసించాయి. అనేక చోట్ల తృణమూల్ కాంగ్రెస్‌ను దాదాపుగా తుడిచిపెట్టేశారు. నందిగ్రామ్, భవానీపూర్ అనే రెండు నియోజకవర్గాల్లో సువేందు అధికారి పోటీ చేయంతో అందరి దృష్టి ఈ రెండు అసెంబ్లీ నియోజకవర్గాలపై పడింది. నందిగ్రామ్‌లో సువేందు సమీప ప్రత్యర్థి తృణమూల్‌కు చెందిన పవిత్ర కర్. ఈ అభ్యర్థి ఎన్నికలకు ముందు బీజేపీని వీడి తృణమూల్‌లో టికెట్ పొందారు. ఈ పవిత్ర కర్ ఒకప్పుడు సువేందు సహాయంతో బీజేపీలో చేరారని వినికిడి. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో సువేందు ఈ అభ్యర్థిని ఓడించారు. అది ఆయా పార్టీల పతనాన్ని లేదా ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని సూచించే కీలక సంకేతం. ఇక అస్సాంలో అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని షాక్ ఇచ్చాయి. ముఖ్యంగా ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న, మూడుసార్లు ఎంపీగా గెలిచిన గౌరవ్ గొగోయ్ తన సొంత ఇలాకా జోర్హాట్‌లో ఓటమి పాలవ్వడం అందరినీ విస్మయానికి గురిచేసింది. మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్ వారసుడిగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన గౌరవ్.. బీజేపీ సీనియర్ నేత హితేంద్రనాథ్ గోస్వామి చేతిలో దాదాపు 22,000 ఓట్ల భారీ తేడాతో పరాజయం పాలయ్యారు. తన లోక్‌సభ పరిధిలోని దాదాపు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ పట్టు కోల్పోవడం గమనార్హం.గౌరవ్ గొగోయ్ ఓటమికి ప్రధాన కారణం ప్రజలకు అందుబాటులో లేకపోవడమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రచార సమయంలో ఆయన క్షేత్రస్థాయిలో తగినంతగా కనిపించలేదని.. కేవలం తన తండ్రి పేరు మీద, అహోం సామాజిక వర్గ సమీకరణాల మీద అతిగా ఆధార పడటం బెడిసి కొట్టిందని చెబుతున్నారు. అలాగే బీజేపీ వ్యూహాత్మకంగా గౌరవ్‌ను 'జాతీయ రాజకీయాలకు మాత్రమే సరిపోయే నేత'గా చిత్రీకరించడంలో సఫలమైందని పేర్కొంటున్నారు. స్థానిక సమస్యల కంటే ఢిల్లీ రాజకీయాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తారన్న ప్రచారం ఓటర్లను తీవ్రంగా ప్రభావితం చేసిందని వివరిస్తున్నారు

# ఏపీ జననాయకుడిగా లోకేష్

విజయవాడ, మే 6,

తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఆయన చంద్రబాబు తరువాత స్థానంలో ఉన్నారు. ఈ మధ్యనే ఆయనకు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కూడా ఇచ్చారు బాబు ఆయనతో ప్రమాణం చేయించారు. ఇక ప్రభుత్వంలో కీలక శాఖలను చూస్తున్న యువ మంత్రిగా ఉన్నారు. అలా పార్టీ ప్రభుత్వంలో లోకేష్ ప్రాధాన్యతమైన ప్రభావవంతమైన పాత్ర నిర్వహిస్తున్నారు. అయితే ఇది మాత్రమే సరిపోదని జనాలకు పార్టీ జనాలకు లోకేష్ మరింతగా కనెక్ట్ కావాల్సిన అవసరం ఉందని పార్టీ భావిస్తోంది అని అంటున్నారు. రాష్ట్రంలో చూస్తే పక్కా మాస్ లీడర్ గా లోకేష్ ని చూపించాలన్న వ్యూహం టీడీపీకి ఉందని అంటున్నారు. లోకేష్ ఇప్పటికే పార్టీ వారిని కలుస్తున్నారు. ప్రభుత్వంలో మంత్రులతో కూడా ఇంటరాక్ట్ అవుతున్నారు. ఎమ్మెల్యేలతో కూడా ఆయన కలసి మెలసి ఉంటున్నారు. క్యాడర్ కి దగ్గరగా ఉండడం చేస్తున్నారు. అయితే ఇది చాలదని అంత కంటే ఎక్కువగా జనంలో ఉండేలా ఒక బృహత్ కార్యక్రమం పార్టీ పెద్దలు డిజైన్ చేస్తున్నారు. అది ఎంతలా అంటే లోకేష్ పేరు జన బాహుళ్యంలో మారు మోగేలా అని అంటున్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో తనలోని నాయకత్వ లక్షణాలను బయటపెట్టారు. దాంతో అందరూ ఆయనలోని కొత్త కోణాన్ని చూశారు అలా ఒకేసారి లోకేష్ పది మెట్లు ఎక్కేశారు. అయితే ఇపుడు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో లోకేష్ మళ్ళీ జనంతో కనెక్ట్ కావాల్సి ఉందని భావిస్తున్నారు. ఇక నారా లోకేష్ విషయం తీసుకుంటే ఆయన 2023లో చేపట్టిన యువగళం పాదయాత్ర సూపర్ సక్సెస్ అయింది అంతకు ముందు ఆ తరువాత అన్నట్లుగా లోకేష్ పాత్రను మార్చేసింది. ఇక ఆ మీదట టీడీపీ కూటమి విజయం సాధించడం లోకేష్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండడం గడచిన రెండేళ్ళలో తన సత్తాను తన శాఖలల నిరూపించుకోవడం వంటివి జరుగుతున్నాయి. అయితే ఈసారి అలా కాదు, 2029 ఎన్నికల నేపథ్యంలో లోకేష్ ఇంతకు ఇంత రాజకీయంగా రాటు తేలాలీ అంటే జనంలో నిత్యం ఉండేలా పార్టీ రాష్ట్ర స్థాయి పర్యటనలు కార్యక్రమాలు డిజైన్ చేస్తోంది అని అంటున్నారు ఫుల్ ఫోకస్ ఉండేలా : ఏపీలో చంద్రబాబుకు దిగ్గజ నేతగా పేరుంది. ఆయన వారసుడిగా లోకేష్ కి పార్టీలో ఎదురులేదు, యాక్సెప్టెన్స్ ఉంది. అయితే జనసామాన్యంలో కూడా దానికి బలమైన ఆమోదం అవసరం అన్నదే పార్టీ వ్యూహకర్తల భావనగా ఉంది. చంద్రబాబు తరువాత సిసలైన నాయకుడు పార్టీకే కాదు రాష్ట్రానికి రేపటి రాష్ట్ర భవిష్యత్తుకూ లోకేష్ అని ఏపీలోని ఆరు కోట్ల జనాలు అంతా ఆమోదించేలా ఉండాలీ అంటే లోకేష్ మరింతగా జనంలో ఉంటూ తన సత్తాను నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. దాని కోసమే పార్టీ ఒక భారీ యాక్షన్ ప్లాన్ ని రూపొందిస్తోంది అని అంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలీ అంటే లోకేష్ మీదనే ఫుల్ ఫోకస్ ఉండేలా టీడీపీ పథక రచన చేస్తోంది అని అంటున్నారు. పార్టీ అధినేత వేరు, మంత్రిగా సామర్థ్యం వేరు, ఆరు కోట్ల మంది ఉన్న ఒక రాష్ట్రాన్ని నడిపించే అధినేతగా ఉండడం వేరు. జనాలకు ఆ భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని అంటున్నారు లోకేష్ లో చంద్రబాబుని చూసుకునేలా ఉండాలంటే మరింతగా లోకేష్ జనంలో ఉంటూ కష్టపడాల్సి ఉందని అంటున్నారు. పై స్థాయిలో పార్టీ పరంగా పదవులు అందుకోవడం కాకుండా జనం నుంచే వాటికి తగిన ఆమోద ముద్ర వేయించుకోవాలంటే ప్రజల వద్దకు లోకేష్ వెళ్లడమే ఉత్తమ మార్గం అని పార్టీలో చర్చ సాగుతోంది. దాంతో రానున్న కాలంలో లోకేష్ తో రాష్ట్ర స్థాయిలో పర్యటించేందుకు భారీ కార్యక్రమాలనే డిజైన్ చేయిస్తున్నారు అని అంటున్నారు. అవి



ఏ స్థాయిలో ఉంటాయో యువ గళాన్ని మించి ఏ తీరున ఉంటాయో అన్నది వేచి చూడాల్సి ఉంది. ఏది ఏమైనా లోకేష్ జన నాయకుడు అనిపించుకోవాలని చూస్తున్నారు అని అంటున్నారు. సో ఆ దిశగా భారీ కార్యాచరణ అయితే టీడీపీ సిద్ధం చేసి పెడుతోంది అని అంటున్నారు

# ఉత్తరాంధ్రలో వారసులోస్తున్నారు

విశాఖపట్టణం, మే 6,

రాజకీయాల్లో వారసత్వాలకు కొరత, కొదవలేదు. సీనియర్లు తమ కుటుంబాల నుంచి నాయకులను పరిచయం చేస్తున్నారు. యువ నేతలు కూడా దూకుడుగానే వ్యవహరిస్తున్నారు. టికెట్ వస్తుందా రాదా అనే విషయాన్ని పక్కన పెడితే యువ నేతలు ఉత్సాహంగానే రాజకీయాలు చేసేందుకు ముందుకు వస్తున్నారు . ఈ క్రమంలో రాయలసీమ నుంచి ఎక్కువ మంది యువ నేతలు కనిపిస్తుండగా.. అదే స్థాయిలో ఉత్తరాంధ్ర నుంచి కూడా యువ నేతలు రాజకీయ రంగ ప్రవేశం ఇప్పటికే చేశారు. మరి కొందరు రెడీగా కూడా ఉన్నారు. అయితే వీరిలో ఎంతమంది ప్రజలను ఒప్పించగలరు.. మెప్పించగలరు.. ఓటు బ్యాంకును సాధించగలరు.. అనే విషయాలు ఎటు తేలడం లేదు. గత ఎన్నికల్లోనే ఒకరిద్దరు సీనియర్ నాయకులు తమ వారసులను రంగంలోకి దింపాలని భావించారు. , పోటీ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అటు వైసిపి ఇటు టిడిపి కూడా వారసులకు టికెట్లు ఇవ్వలేదు. దీంతో వారసులు పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు వచ్చే ఎన్నికల నాటికి మాత్రం ఖచ్చితంగా తమ వారసులను బరిలో నెలపాలని సీనియర్లు ఇప్పటినుంచే పట్టుబడుతున్నారు. తమ పిల్లలను నియోజకవర్గాల్లోకి దింపేశారు కూడా. ఇలాంటి వారిలో ఉమ్మడి విశాఖపట్నంలోని నర్సీపట్నం నియోజకవర్గం నుంచి చింతకాయల విజయ్ దూకుడుగా ఉన్నారు. ఈయన పార్టీలో సీనియర్ యువనేతగా పనిచేస్తున్నారు. గత ఎన్నికల సమయంలోనూ దీనికి ముందు కూడా ఆయన యాక్టివ్గా పార్టీ కార్యక్రమాల్లో పార్టిసిపేట్ చేశారువచ్చే ఎన్నికల్లో కచ్చితంగా విజయ్ కు టికెట్ ఇవ్వాల్సిందేనని ఆయన తండ్రి, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పట్టుబడుతున్నారు. పైగా లోకేష్ టీం లో ఉన్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది. దీంతో ఖచ్చితంగా విజయ్‌కు టికెట్ లభించటం ఖాయమని అంటున్నారు. ఇక స్థానికంగా ఉన్న రాజకీయాలను గమనిస్తే చింతకాయల విజయ్ కు యువత ఫాలోయింగ్ ఎక్కువగానే ఉంది. ప్రజల్లోనూ అయ్యన్నపాత్రుడుకు ఉన్న సానుభూతి.. వారికి ఉన్న రాజకీయ వర్గం విజయ్‌కు అనుకూలంగానే మారే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఆయన విజయం సాధించడం ఖాయమని చెబుతున్నారు ఇక ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాల వలస నియోజకవర్గం నుంచి ఈ దఫా తమ్మినేని చిరంజీవి కచ్చితంగా పోటీ చేస్తారని ఆయన తండ్రి అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఘంటాపదంగా చెబుతున్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లోనే చిరంజీవి నాగ్‌కు టిక్కెట్టు ఇవ్వాలని సీతారాం పట్టుబట్టారు. కానీ.. అనూహ్యంగా రాజకీయ పరిణామాలు మారిపోవడంతో జగన్ ఈ విషయాన్ని పక్కనపెట్టి సీతారామ్‌కే టికెట్ కేటాయించారు. కానీ ఇప్పుడు ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నందున వచ్చే ఎన్నికల్లో చిరంజీవి నాగ్ కు టికెట్ ఇవ్వాల్సిందేనని సీతారాం తేల్చేశారు. దీనిపై వైసీపీ అధినేత జగన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోయినప్పటికీ టికెట్ ఖాయమనే చర్చ నడుస్తోంది ఇక చిరంజీవి రాజకీయాలను చూసుకుంటే గత రెండు ఎన్నికల్లో కూడా తండ్రి తరఫున ఆయన ప్రచారం చేశారు. యువతను ఆకట్టుకునే లాగా వ్యవహరించారు. ముఖ్యంగా ఐటి రంగంలో అనుభవం ఉన్న చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని ముమ్మరం చేయడం విశేషం. తరచుగా సోషల్ మీడియాలో ఆయన అనేక పోస్టులు పెడుతూ ఉంటారు. యూట్యూబ్ లో చానల్స్ కూడా నడుపుతారు. దీంతో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉందని చెబుతారు. ఇది వచ్చే ఎన్నికల్లో చిరంజీవికి కలిసివచ్చే అంశం అని అంటున్నారు. ఇక ఉత్తరాంధ్రకు చెందిన మరో యువ నాయకుడు కిడారి శ్రావణ్ కుమార్ 2014లో వైసిపి తరఫున అరకు నుంచి పోటీ చేసిన కిడారి సర్వేశ్వరరావు తర్వాత కాలంలో టిడిపిలోకి వచ్చారు. ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని కూడా చర్చ నడిచింది. ఇంతలోనే మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో సర్వేశ్వరరావు మృతి చెందారు. అనంతరం ఆయన వారసుడిగా కిడారి శ్రావణ్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు ఆయనకు మంత్రి పదవి కూడా ఇచ్చారు. నిజానికి అప్పటికి అటు అసెంబ్లీకి కానీ ఇటు శాసన మండలికి కానీ శ్రావణ్ కుమార్ ప్రాతినిధ్యం వహించడం లేదు. అయినప్పటికీ ఆరు మాసాల పాటు ఆయన మంత్రిగా పనిచేశారు. తర్వాత 2019 ఎన్నికల్లో అదే అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయనకు టిడిపి టికెట్ ఇచ్చింది. కానీ వైసీపీ హవాతో పాటు జగన్ పాదయాత్ర కారణంగా శ్రావణ్ కుమార్ పరాజయం పాలయ్యారు. ఓ రకంగా చెప్పాలంటే ఆయనకు డిపాజిట్ దక్కలేదని కూడా ప్రచారంలో ఉంది. గత ఎన్నికల విషయానికి వచ్చేసరికి అసలు పార్టీ టికెట్ కూడా ఇవ్వలేదు. అంతర్గతంగా చేయించిన సర్వేలు పార్టీ సీనియర్ నాయకులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు గత ఎన్నికల్లో ఈ టికెట్ను మిత్రపక్షమైన బిజెపికి కేటాయించారు. ఇక వచ్చే ఎన్నికల నాటికైనా కిడారి శ్రావణ్‌కు టికెట్ దక్కుతుందా లేదా అనేది చూడాలి. ప్రస్తుతం అయితే ఆయన తన ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో యువతను ఆకర్షించే దిశగా కూడా ప్రయత్నిస్తున్నారు. కానీ, వచ్చే ఎన్నికల నాటికి టికెట్ విషయంలో పార్టీ నుంచి ఇంకా ఎటువంటి హామీ లభించలేదు. ఆయన చేసే పనితీరు, పార్టీలో వ్యవహరించే విధానాలు, పార్టీని ముందుకు తీసుకెళ్లే విషయంలో ఎలా వ్యవహరిస్తారు అనే అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే టికెట్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని స్థానిక టిడిపి నేతలు చెబుతున్నారు. సో ఇలా కొంతమంది యువ నాయకులు ఉత్తరాంధ్ర నుంచి రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మరి ఏ మేరకు సక్సెస్ అవుతారు అనేది చూడాలి.

# విశాఖలో ఎమ్మెల్యే వర్సెస్ కార్పొరేటర్..!

విశాఖపట్టణం, మే 6,

విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి సెంట్రల్ పార్క్ (పాత సెంట్రల్ జైలు రోడ్డు) వద్ద సుమారు ఆరు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయ తలపెట్టిన ఫుడ్ కోర్టు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ ప్రాజెక్టుపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం, ప్రస్తుతానికి పనులన్నింటినీ నిలిపివేస్తూ స్టేటస్ కో విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొద్దిరోజుల క్రితమే ఈ ఫుడ్ కోర్టు నిర్మాణానికి విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అట్టహాసంగా శంకుస్థాపన చేశారు.అయితే, గ్రీనరీ మరియు బహిరంగ ప్రదేశాల కోసం ఉద్దేశించిన సెంట్రల్ పార్క్ స్థలంలో వాణిజ్య పరమైన ఫుడ్ కోర్టును నిర్మించడం నిబంధనలకు విరుద్ధమని జనసేన సీనియర్ నేత, కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ హైకోర్టును ఆశ్రయించారు. పర్యావరణ నిబంధనలను పక్కనబెట్టి, పార్కును వాణిజ్య కేంద్రంగా మార్చడం వల్ల నగరంలోని ఊపిరితిత్తుల్లాంటి పార్కులు దెబ్బతింటాయని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం స్టేటస్ కో విధిస్తూ ఆదేశాలిచ్చింది.వేసవి సెలవుల అనంతరం కోర్టు తిరిగి తెరిచి, విచారణ జరిగే వరకు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో తమ వివరణ ఇవ్వాలని జీవీఎంసీ , వీఎంఆర్డీఏ , జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖలకు నోటీసులు జారీ చేసింది. ఈ పరిణామం ఇప్పుడు విశాఖ జనసేనలో అంతర్గత విభేదాలను రోడ్డుపైకి తెచ్చింది. ఒకవైపు జనసేనఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ ప్రాజెక్టును తన ప్రతిష్టాత్మక విజయంగా చెప్పుకుంటుండగా, అదే పార్టీకి చెందిన కార్పొరేటర్ మూర్తి యాదవ్ కోర్టుకు వెళ్లి దాన్ని అడ్డుకోవడం రాజకీయంగా కలకలం రేపుతోంది.నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని మూర్తి యాదవ్ వర్గం ఆరోపిస్తుంటే.. అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వంశీకృష్ణ మద్దతుదారులు విమర్శిస్తున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఉన్న నైట్ ఫుడ్ కోర్టును తొలగించి, పాత వెండర్లను కాదని కొత్త వారికి షాపులు కేటాయిస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో ఈ స్టే రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

================

# నెల్లూరులో చకచకా మహానాడు ఏర్పాట్లు

నెల్లూరు మే 6, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు.. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఏటా నిర్వహించే పసుపు పండుగ 'టీడీపీ మహానాడు.' పార్టీలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ మహానాడును మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఒక్క కరోనా సమయంలోనే ఆన్‌లైన్ వేదికగా దీనిని నిర్వహించా రు. ఆ తర్వాత.. పలు జిల్లాల్లో దీనిని నిర్వహిస్తూ.. పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ! ఈనెల 29న అన్నగారి జయంతిని పురస్కరించుకుని నిర్వహించే మహానాడుకు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. 1) తాజాగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడం. ఇప్పటికే వారితో ప్రమా ణం కూడా చేయించారు. ప్రస్తుతం వీరి ఆధ్వర్యంలోనే మహానాడును నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో యువత సెంట్రిక్‌గానే మహానాడును నిర్వహిం చేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. మహిళలకు ప్రాధాన్యం: ఈ దఫా టీడీపీలో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే కమిటీలలోనూ వారికి ప్రాధాన్యం ఇచ్చారు. మహానాడు వేదికగా.. మహిళా ప్రాతినిధ్యంపై కీలక ప్రకటన చేయనున్నారు. ఈ నేపథ్యంలో మహానాడుకు అత్యంత ప్రాధాన్యం పెరిగింది. మరో రెండున్నరేళ్లలో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం కూడా రానున్న నేపథ్యం కూడా దీనికి తోడైంది. వేదిక మార్పు వెను.. ! వాస్తవానికి ఈ దఫా మహానాడును శ్రీకాకుళంలో నిర్వహించాలని భావించారు. దీనికి సంబంధించి టెక్క లి, ఎచ్చర్ల నియోజకవర్గాల్లో రెండు చోట్ల పలు ప్రాంతాలను కూడా పరిశీలించారు. అయితే.. అనూహ్యంగా ఈ వేదిక నెల్లూరుకు మారింది. శ్రీకాకుళం కడు దూరంగా ఉండడం.. కార్యకర్తలను ఎండలో అక్కడకు తరలించడం ఇబ్బందిగా ఉంటుందన్న నేపథ్యంలో వేదికను నెల్లూరుకు మార్చారు. అదేసమయంలో సీమలో పార్టీని బలోపేతం చేయాలన్న లక్ష్యం కూడా దీనికి కలిసి వచ్చింది. కాగా.. గత ఏడాది మహానాడును కడపలో నిర్వహించిన విషయం తెలిసిందే.

# కిం.. కర్తవ్యం...

## పక్క చూపులు చూస్తున్న నేతలు

గుంటూరు, మే 6,

ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలామంది నేతలు గుడ్ బై చెప్పారు. ఎన్నికల ముందు వచ్చిన వారు ఎలాగోలా ఛాన్స్ దక్కించుకున్నారు. కానీ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత చాలామంది నేతలు చేరారు. కానీ అటువంటి వారికి ఎటువంటి పదవులు లేవు. కూటమి ప్రభుత్వంలో సరైన గౌరవం దక్కడం లేదు. స్థానికంగాను కూటమినేతలు వారిని కలుపుకెళ్లడం లేదు. కేవలం భవిష్యత్తు రాజకీయ అవసరాలు, హామీ మేరకు మాత్రమే వారు కూటమి పార్టీల్లో చేరారు. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనతో తమకు పోటీకి అవకాశం దక్కుతుందని భావించి ఎక్కువమంది వైసీపీని వీడారు. అయితే ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లును కేంద్రం ఉపసంహరించుకుంది. అదే సమయంలో కూటమి పార్టీల్లో సరైన గౌరవం దక్కడం లేదు. దీంతో వైసీపీని వీడి కూటమిలో చేరిన నేతలు ఆందోళనతో ఉన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగారు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి. ఆయన రాజశేఖర్ రెడ్డికి సమీప బంధువు కూడా. రాజశేఖర్ రెడ్డి తోడల్లుడు వైవి సుబ్బారెడ్డి. ఆయన బావ వరుస అవుతారు బాలినేని. అందుకే రాజశేఖర్ రెడ్డి ఆయనకు ఎనలేని ప్రాధాన్యమిచ్చారు. చిన్న వయసులోనే అసెంబ్లీ టిక్కెట్ ఇప్పించి గెలిపించుకున్నారు. మంత్రి పదవి కూడా ఇచ్చారు. ఆ తర్వాత జగన్ వెంట అడుగులు వేసిన బాలినేనికి ఎనలేని ప్రాధాన్యం దక్కుతూ వచ్చింది. కానీ చిన్న చిన్న కారణాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమైన బాలినేని పవన్ కళ్యాణ్ కు దగ్గర అయ్యారు. జనసేనలో కూడా చేరారు. ఏడాదిన్నర దాటుతున్న ఎటువంటి గుర్తింపు లేదు ఆయనకు. భవిష్యత్తులో ఒంగోలు నుంచి పోటీ చేస్తామనే పరిస్థితి కూడా లేదు. నియోజకవర్గాల పునర్విభజన కూడా ఉండదని తేలిపోయింది. దీంతో ఏం చేయాలో బాలినేనికి పాలు పోవడం లేదుమరో మాజీ మంత్రి ఆళ్ల నాని పరిస్థితి కూడా అలానే ఉంది. ఏలూరు నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ఆయనకు డిప్యూటీ సీఎం ఇచ్చి మరి గౌరవించారు జగన్మోహన్ రెడ్డి. మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ఆయన పార్టీకి గుడ్ బై చెప్పారు. తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. అయితే ఆయన రాకను ఏలూరు టిడిపి క్యాడర్ వ్యతిరేకించింది. కేవలం పునర్విభజనతో ఏదో ఒక నియోజకవర్గంలో నుంచి పోటీ చేయవచ్చు అన్న ఆలోచనతోనే ఆయన టిడిపిలో చేరారు. కానీ ఇక్కడ పరిస్థితి బాగాలేదు. నియోజకవర్గాల పునర్విభజన జరిగే పని కాదు. ఆయన సైతం ఇప్పుడు డిఫెన్స్ లో పడిపోయినట్లు తెలుస్తోంది.మరోవైపు మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ పరిస్థితి కూడా అలానే ఉంది. రాజ్యసభ పదవి వదులుకొని మరి ఆయన టిడిపిలో చేరారు. నియోజకవర్గాల పునర్విభజన తో తన కుమారుడికి పోటీ చేసే అవకాశం దక్కుతుందని అంచనా వేసి ఆ నిర్ణయానికి వచ్చారు. కానీ ఇక్కడకు వచ్చాక టిడిపి శ్రేణులు ఆయనను పట్టించుకోవడం లేదు. పైగా రేపల్లెలో అనగానే సత్యప్రసాద్ పట్టు బిగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో భవిష్యత్తు భరోసా లేక సతమవుతున్నారు మోపిదేవి వెంకటరమణ. ఈ ముగ్గురు నేతలు అనవసరంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడిపోయామన్న బాధతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఏం చేయాలో వారికి పాలు పోవడం లేదు. అయితే కొద్ది రోజులు వేచి చూసి ఒక నిర్ణయానికి రావాలని భావిస్తున్నట్లు సమాచారం.

# తమిళనాడు సీఎం మనోడే...

చిత్తూరు, మే 6



తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న విజయ్ తలపల్లి జోసెఫ్ కుటుంబం ఆంధ్రప్రదేశ్ మూలాలున్న వ్యక్తి. ఏపీ నుంచి వలస వెళ్లిన కుటుంబం. విజయ్ తాత అప్పటి మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో రామేశ్వరానికి వలస వెళ్లారు. అక్కడే చేపల వ్యాపారం చేస్తూ స్థిరపడి, మత్స్యకార కుటుంబానికి చెందిన మహిళను వివాహం చేసుకున్నారు. అయితే విజయ్ తాతకు అది రెండో వివాహం. వారిద్దరికి చంద్రశేఖర్ జన్మించారు. చంద్రశేఖర్ తమిళ చిత్ర పరిశ్రమలో రచయితగా మారి అక్కడ పరిచయం అయిన శోభను వివాహం చేసుకున్నారు. శోభ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వారు.ఇద్దరిదీ ప్రేమ వివాహం. వారిద్దరి సంతానమే జోసెఫ్ విజయ్.జోసెఫ్ విజయ్ తాత చిత్తూరు జిల్లా మాదిగ కుటుంబానికి చెందిన వారు. తాత వారసత్వంగా విజయ్ క్రైస్తవ మతం స్వీకరించారు. జోసెఫ్ విజయ్ గా మారారు. విజయ్ చిన్న నాటి నుంచి క్రైస్తవ మతానికి ఆకర్షితుడై ఇంటర్ చదివే రోజుల నుంచి చర్చిలకు వెళ్లి ప్రార్థనలకు హాజరయ్యేవారు. అందుకే విజయ్ ఈ ఎన్నికల్లో మతం సమానత్వం అని ప్రకటించుకుని జనం ముందుకు వెళ్లారు. దేశంలోనే విజయ్ మూడవ దళిత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చిత్ర పరిశ్రమలో ఉన్న కులవివక్షను గుర్తించిన విజయ్ పరిశ్రమలో తాను తిరుగులేని హీరోగా నిలదొక్కుకోవాలనుకున్నారు. అహర్నిశలూ శ్రమించి హీరోగా మారి.. దళపతి అయ్యారుతొలినాళ్లలో చిత్ర పరిశ్రమలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ విజయ్ వెనుదిరిగి చూడలేదు. తన కష్టాన్ని నమ్ముకున్నారు. ఎందరు అవమానించినా తన గోల్ ను మాత్రం వదలలేదు. హీరోగా మారి వరస హిట్లు కొట్టి మొత్తం 68 సినిమాల్లో నటించారు. పేర ప్రతిష్టలతో పాటు కోట్లాది రూపాయలు వెనకేసుకున్న విజయ్ తనను ఆదరించిన తమిళ ప్రజలకు ఏదో ఒకటిచేయాలని భావించారు.అందుకే ఆయన తర్వాత లక్ష్యం తమిళనాడు ముఖ్యమంత్రిగా మారడమే. అందుకు సమయం కూడా కలసి వచ్చింది. తమిళనాడులో కరుణానిధి, జయలలిత మరణం తర్వాత రాజకీయ శూన్యత ఉందని విజయ్ పసిగట్టాడు. రజనీకాంత్ వంటి సూపర్ స్టార్స్ పార్టీ పెట్టి మళ్లీ వెనక్కు తగ్గినా తాను మాత్రం ముందుకే వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అందుకే ఎవరితో కలవకూడదని, ఒంటరిగా పోటీ చేసి మరో టార్గెట్ రీచ్ అయ్యాడు. ముఖ్యమంత్రి అయ్యేందుకు మరో ఎనిమిది స్థానాలు వెనకబడినప్పటికీ విజయ్ మాత్రం గురి చూసి తన గోల్ ను ఛేదించాడు. అందుకే దళపతి విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టబోతున్నారు.

# టీడీపీలోకి కేశినేని నాని

విజయవాడ, మే 6, (న్యూస్ పల్స్)

రాజకీయాల్లో కొందరు దురదృష్టవంతులు ఉంటారు. అప్పటివరకు గెలిచిన పార్టీలో ఉండి.. ఎన్నికల ముంగిట ఓడిపోయే పార్టీలో చేరుతుంటారు. ఇలా మూల్యం చెల్లించుకున్న నేతలు ఎంతోమంది ఉన్నారు. అటువంటి వారిలో విజయవాడ మాజీ ఎంపీ కేసినేని నాని ఒకరు. దాదాపు పది సంవత్సరాలు పాటు టిడిపి ఎంపీగా ఉన్నారు నాని. రెండోసారి గెలిచేసరికి ఆయన టిడిపి నాయకత్వంతో విభేదించారు. విజయవాడ రాజకీయాలతో తెలుగుదేశం పార్టీకి దూరమయ్యారు. అనివార్య పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మూడోసారి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే అవమానాన్ని తట్టుకోలేక రాజకీయాలనుంచి దూరమవుతున్నట్లు ప్రకటించారు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆయన టిడిపి నాయకత్వానికి దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది.ట్రావెల్స్ రంగంలో కేశినేని నాని ఉండేవారు. కేశినేని ట్రావెల్స్ ద్వారా సూపరిచితులు. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు చేయడంతో ఆ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత చంద్రబాబు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014లో టికెట్ దక్కించుకొని విజయవాడ ఎంపీ అయ్యారు కేసినేని నాని. ఐదేళ్లపాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు. టిడిపి నాయకత్వంతో సైతం సమన్వయం చేసుకునేవారు. అధినేత చంద్రబాబుకు దగ్గరగా ఉండేవారు. అయితే 2019లో జగన్ ప్రభంజనంలో సైతం కేసినేని నాని రెండోసారి గెలిచారు. గెలిచిన నాటి నుంచి ఆయన స్వరం మారింది. తన సొంత చరిష్మతో గెలిచినట్లు ఆయన భావించారు. ముఖ్యంగా విజయవాడలో లోకల్ పాలిటిక్స్ తో ఏకంగా అధినేత కుమారుడు లోకేష్ ను విభేదించడం ప్రారంభించారు. అలా పార్టీకి దూరమయ్యారు. అయితే ఇదే అదునుగా ఆయన తమ్ముడు చిన్ని పార్టీలో యాక్టివ్ అయి సోదరుడు నాని పై టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎంపీగా గెలిచారు. దానిని తట్టుకోలేక రాజకీయాలనుంచి దూరమయ్యారు నాని.ప్రత్యేక పరిస్థితుల్లోనే కేశినేని నాని టిడిపికి దూరమయ్యారు. చంద్రబాబు విషయంలో ఆయన సానుకూలంగానే ఉండేవారు. కానీ కృష్ణ జిల్లాలో మిగతా టిడిపి నేతలతో ఆయనకు అంతగా పడేది కాదు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా విజయవాడ నగర మేయర్ టిడిపి అభ్యర్థిగా నాని కుమార్తెను ప్రకటించారు చంద్రబాబు. అయితే కొందరు కావాలనే ఓడించారని టిడిపి నేతలపై ఆయనకు కోపం ఉండేది. అటువంటి వారికి లోకేష్ ప్రోత్సాహం ఉందన్నది కేసినేని నాని లో అనుమానం. అప్పట్లో ఆయన అలా పార్టీకి దూరమయ్యారు. అయితే మరోసారి తన కుమార్తెకు విజయవాడ మేయర్ అభ్యర్థిగా ప్రకటిస్తే టిడిపిలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు నాని చంద్రబాబుకు విన్నవించినట్లు తెలుస్తోంది. ఒకవేళ చంద్రబాబు దయ తలిస్తే మాత్రం కేశినేని



నాని టిడిపిలోకి ఎంట్రీ ఖాయం. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# పవన్ వర్సెస్ విజయ్

## లెక్కలు చూస్తున్న ఫ్యాన్స్

కాకినాడ, మే 6

నిన్న తమిళనాడు లో ఎన్నికల ఫలితాలు బయటకు వచ్చినప్పటి నుండి సోషల్ మీడియా లో విజయ్ , పవన్ కళ్యాణ్ లను పోలుస్తూ నెటిజెన్స్ పవన్ కళ్యాణ్ పై విపరీతమైన ట్రోల్స్ వేయడం మొదలు పెట్టారు. ధైర్యం గా ఎన్నికల్లో ముందుకు వెళ్తే, విజయ్ కి వచ్చిన ఫలితాలు వస్తాయని, పవన్ కళ్యాణ్ తాను ముఖ్యమంత్రి అవ్వాలని ఎప్పుడూ పని చెయ్యలేదని , జగన్ పతనం కోసమే ఆయన పార్టీ ని పెట్టాడని, 2024 ఎన్నికల్లో చంద్రబాబు అరెస్ట్ అయ్యినప్పుడు ఏర్పడిన పొలిటికల్ స్పేస్ ని వాడుకొని , ఒక ప్రత్యామ్నాయం గా పవన్ కళ్యాణ్ ముందుకు వెళ్లుంటే ఆయనకు సీఎం అయ్యే అవకాశం ఉండేదని, కానీ ఆయన 15 ఏళ్ళ పాటు చంద్రబాబు ని సీఎం గా చూడాలని




కోరుకుంటున్నాడని ఇలా చాలా మంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు, విశ్లేషించారు.కానీ రాజకీయ విశ్లేషకులు చెప్పేది ఏమిటంటే, తమిళనాడు లో పొలిటికల్ స్పేస్ గత పదేళ్ల నుండి ఉంది, సరైన సమయం చూసుకొని , అర్బన్ ఓటర్లను నమ్ముకొని విజయ్ రాజకీయాల్లోకి వచ్చాడు , అది ఆయనకు బాగా కలిసొచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలు అందుకు పూర్తిగా భిన్నం. తెలుగు దేశం పార్టీ , వైసీపీ పార్టీలకు సంస్థాగత ఓటు బ్యాంక్ 35 శాతం వరకు ఉంటుంది. కరుడుగట్టిన ఓటు బ్యాంకు అది, పవన్ కళ్యాణ్ కి ఎంత వేవ్ క్రియేట్ అయినా 20 నుండి 25 శాతం ఓటు బ్యాంక్ మాత్రమే వస్తుంది, టీడీపీ, వైసీపీ లలో ఏదో ఒక పార్టీ పూర్తిగా భూస్థాపితం అయితేనే పవన్ కళ్యాణ్ కి ఛాన్స్ ఉంటుంది, అప్పటి వరకు ఎదురు చూడక తప్పదని అంటున్నారు. 2024 ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ వేవ్ కారణంగా యూత్ ఓటర్లు కూటమి వైపు మొగ్గు చూపారు.పవన్ కళ్యాణ్ వేవ్ కారణంగా కచ్చితంగా 20 శాతం ఓటు బ్యాంక్ కూటమికి అదనంగా తోడైంది, భవిష్యత్తులో ఇలా మన ఆంధ్ర ప్రదేశ్ లో కూడా యువత మీద ఆధారపడి రాజకీయాలు వస్తాయి. అప్పుడు మాత్రమే పవన్ కళ్యాణ్ కి ఒక స్పేస్ ఏర్పడుతుందని అంటున్నారు విశ్లేషకులు. తమిళనాడు లో విజయ్ కి ఆ స్థాయి ఓటింగ్ రావడానికి కారణం , అర్బన్ ప్రాంతాల్లో ఉన్న యువత నే, అలాంటి యువత మనకు కూడా చాలామంది ఉన్నారు కానీ, అది ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచేంత రేంజ్ లో కాదని అంటున్నారు. అలాంటి రోజు రావాలంటే పవన్ కళ్యాణ్ 2034 వరకు ఎదురు చూడక తప్పదని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# బీజేపీకి సౌత్ చాలెంజ్

హైదరాబాద్, మే 6, (

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భారత రాజకీయాల్లో బీజేపీ ఆధిపత్యాన్ని మరోసారి చాటిచెప్పాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిల్లో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసిన కమలదళం, ఉత్తర, ఈశాన్య భారత్‌లో తన పట్టును మరింత పటిష్టం చేసుకుంది. అయితే, దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం పార్టీ ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయింది. కర్ణాటక మినహా మిగిలిన దక్షిణ భారత రాష్ట్రాల్లో బీజేపీ విస్తరణ ఇంకా ఒక సవాలుగానే మిగిలిపోయింది.తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ద్రవిడ ఆత్మగౌరవ వాదం, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వం బీజేపీ జాతీయ అజెండాకు అడ్డంకిగా మారుతున్నాయి. 'యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ సౌత్ ఏషియా' వంటి భావనలు ప్రాంతీయ ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, జాతీయ పార్టీల విస్తరణను నిరోధిస్తున్నాయి.కేరళ, తమిళనాడులో బీజేపీ అమలు చేసిన వ్యూహాలు క్షేత్రస్థాయిలో ఆశించిన మార్పును తీసుకురాలేదు. తమిళనాడులో పార్టీ సొంతంగా ఎదగలేక అన్నాడీఎంకేపై ఆధారపడటం, కేరళలో పోలరైజేషన్ రాజకీయాల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడం వంటివి పార్టీకి ప్రతికూలంగా మారాయి.స్థానిక సమస్యలను గుర్తించడంలో, క్షేత్రస్థాయి నేతలను ప్రోత్సహించడంలో పార్టీ చేస్తున్న పొరపాట్లు, ప్రతిపక్షాలకు కలిసొస్తున్నాయి. ఏపీలో టీడీపీతో పొత్తు వల్ల బీజేపీ కంటే ఆ ప్రాంతీయ పార్టీకే ఎక్కువ లాభం చేకూరుతోందనే విశ్లేషణలు ఉన్నాయి.దక్షిణాదిలో విస్తరించాలంటే బీజేపీ తన వ్యూహాలను క్షుణ్ణంగా సమీక్షించుకోవాలి. జాతీయ అజెండాతో పాటు, రాష్ట్రాల ప్రత్యేక సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ స్థానిక నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. కుల, ప్రాంతీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, అన్ని వర్గాలను కలుపుకుపోయేలా కార్యాచరణ ఉండాలి. తమిళనాడులో 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) వంటి కొత్త శక్తుల ఆవిర్భావం, రాజకీయాల్లో వస్తున్న మార్పులను బీజేపీ గమనించాలి.

# సీఎం క్యాండిట్...

## సిట్టింగ్ ఎంపీ...ఓటమి

గౌహతి, మే 6,

కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్యమంత్రిగా భావించిన గౌరవ్ గొగోయ్.. సిట్టింగ్ ఎంపీగా ఉండి కూడా అసెంబ్లీ పోరులో పరాజయం పాలవ్వడం ఇప్పుడు అస్సాంలో హాట్ టాపిక్‌గా మారింది. . కేవలం వారసత్వంతోనే గెలవలేమని, ప్రజల మధ్య ఉండకపోతే ఎంతటి దిగ్గజాలకైనా ఓటమి తప్పదని ఈ ఫలితం నిరూపించిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని షాక్ ఇచ్చాయి. ముఖ్యంగా ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న, మూడుసార్లు ఎంపీగా గెలిచిన గౌరవ్ గొగోయ్ తన సొంత ఇలాకా జోర్హాట్‌లో ఓటమి పాలవ్వడం అందరినీ విస్మయానికి గురిచేసింది. మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్ వారసుడిగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన గౌరవ్.. బీజేపీ సీనియర్ నేత హితేంద్రనాథ్ గోస్వామి చేతిలో దాదాపు 22,000 ఓట్ల భారీ తేడాతో పరాజయం పాలయ్యారు. తన లోక్‌సభ పరిధిలోని దాదాపు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ పట్టు కోల్పోవడం గమనార్హం.గౌరవ్ గొగోయ్ ఓటమికి ప్రధాన కారణం ప్రజలకు అందుబాటులో లేకపోవడమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రచార సమయంలో ఆయన క్షేత్రస్థాయిలో తగినంతగా కనిపించలేదని.. కేవలం తన తండ్రి పేరు మీద, అహోం సామాజిక వర్గ సమీకరణాల మీద అతిగా ఆధార పడటం బెడిసి కొట్టిందని చెబుతున్నారు. అలాగే బీజేపీ వ్యూహాత్మకంగా గౌరవ్‌ను 'జాతీయ రాజకీయాలకు మాత్రమే సరిపోయే నేత'గా చిత్రీకరించడంలో సఫలమైందని పేర్కొంటున్నారు. స్థానిక సమస్యల కంటే ఢిల్లీ రాజకీయాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తారన్న ప్రచారం ఓటర్లను తీవ్రంగా ప్రభావితం చేసిందని వివరిస్తున్నారు.ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఈ ఎన్నికల్లో.. 'అభివృద్ధి వర్సెస్ అడ్డంకులు'గా మధ్య పోటీగా అభివర్ణించి ఓటర్ల మనసు గెలుచుకున్నారు. గత ఐదేళ్లలో జోర్హాట్‌లో జరిగిన మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జోర్హాట్‌లో చేరిన హోలోంగపర్ పంచాయితీ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి బీజేపీకి బాగా కలిసొచ్చింది.

హితేంద్రనాథ్ గోస్వామి ఎక్కడా దూకుడుగా వ్యవహరించకుండా.. గౌరవ్‌ను గౌరవిస్తూనే.. తాను లోకల్ లీడర్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పడం ఓటర్లను ఆకట్టుకుంది.కేంద్ర మంత్రి పవిత్ర మార్గరీటా జోర్హాట్‌లో మకాం వేసి క్షేత్రస్థాయిలో చేసిన కృషి గొగోయ్ ఓటమిలో కీలక పాత్ర పోషించింది. గౌరవ్ లాగే అహోం సామాజిక వర్గానికి చెందిన పవిత్ర.. నిరంతరం ప్రజల్లో ఉంటూ గొగోయ్ ఓటు బ్యాంకును చీల్చగలిగారు. దీనికి తోడు హిమంత బిశ్వ శర్మ నిర్వహించిన భారీ ర్యాలీలు, ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ ఓటమికి కారణం అయ్యాయి. యువ ఓటర్లలో అత్యధిక భాగం పోలింగ్ రోజున అందుబాటులో లేకపోవడం కూడా గౌరవ్ మెజారిటీని తగ్గించింది.

=========

# మారిపోయిన కశ్మీరం...

శ్రీనగర్, మే 6, (

మన స్వస్థలాన్ని వదిలి వెళ్ళిపోతే ఎంత బాధ ఉంటుంది.. ఎన్నో సంవత్సరాల తర్వాత మళ్లీ మన పురిటి గడ్డకు వస్తే ఎంతటి ఆవేదన ఉంటుంది.. ఆ భావోద్వేగాన్ని మాటల్లో చెప్పలేం. అప్పట్లో సునామీ వచ్చినప్పుడు చెన్నై పరిసర ప్రాంతాల్లో ఉన్న చాలామంది బతుకు జీవుడా అనుకుంటూ ఎక్కడికో వెళ్లిపోయారు. ఆ తర్వాత సునామీ వచ్చిన రోజును గుర్తుకు తెచ్చుకొని చెన్నై వస్తుంటారు. తమ వాళ్ళు కళ్ళముందే చనిపోవడంతో.. ఆ బాధను తట్టుకోలేక.. సముద్రాన్ని చూసి విలపిస్తుంటారు. ప్రకృతి విలయం వల్ల జరిగిన నష్టాన్ని ఇప్పటికీ అక్కడి ప్రజలు మర్చిపోలేకపోతున్నారు. అటువంటిది సాటి మనుషులు దారుణానికి పాల్పడితే.. మారణ హోమానికి కారణమైతే.. వారి వల్ల ఆప్తులను కోల్పోయి.. కట్టుబట్టలతో వేరే ప్రాంతాలకు వెళ్తే.. ఆ బాధ ఎంత ఘోరంగా ఉంటుంది. ఆ బాధ ఎంత దారుణంగా ఉంటుంది. అటువంటి బాధను దశాబ్దాలుగా మోశారు కాశ్మీర్ పండిట్లు.ఆర్టికల్ 370 రద్దు తర్వాత.. జమ్ము కాశ్మీర్లో ఎన్నికలు జరిగిన తర్వాత.. అక్కడ పరిస్థితులు మారిపోతున్నాయి. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాలేకపోయినప్పటికీ.. జమ్ము కాశ్మీర్లో ఒకప్పటి మాదిరిగా పరిస్థితి ఒకప్పటి మాదిరిగా లేదు. తాజా పరిస్థితులు అక్కడ మారిన వాతావరణాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ముఖ్యంగా కాశ్మీర్ పండిట్లు జమ్ము కాశ్మీర్ తిరిగి వస్తున్నారు. అక్కడ మూతపడిన మందిరాలను తెలుస్తున్నారు. గుడులను శు భ్రపరుస్తున్నారు. ఆలయాలను పూర్తిగా పునర్నిర్మిస్తున్నారు. దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. కాశ్మీర్ పండిట్లకు స్థానికంగా ఉన్న ముస్లింలు కూడా సహకరిస్తున్నారు. 19 89, 90 కాలంలో ఏ ముస్లింలు అయితే కాశ్మీరీ పండిట్లను కాశ్మీర్ నుంచి వెళ్లగొట్టారో.. వారే ఇప్పుడు కాశ్మీర్ పండిట్లకు సహకరిస్తున్నారు.ఇటీవల నార్త్ కాశ్మీర్ లోని కుప్వారా జిల్లాలో చందిగ్రామ్ మందిరాన్ని పున ప్రతిష్టించారు.. దీనికోసం స్థానికంగా ఉన్న ముస్లింలు కాశ్మీర్ పండిట్లకు సహకరించారు.. బారా ముల్లా జిల్లాలోని కచ్వా ప్రాంతంలో వినాయకుడి ఆలయాన్ని కూడా బాగు చేశారు. ఈ ఆలయాన్ని వదిలి వెళ్ళిన తర్వాత పూర్తిగా నాశనమైపోయింది. అక్కడి అధికారులు చుట్టూ కంచె మాత్రమే నిర్మించారు. కాశ్మీర్ పండిట్లు ఆలయాన్ని పూర్తిగా పునరుద్ధరించారు. ఫలితంగా ఆలయం ఇటీవల పున ప్రారంభమైంది.ఆలయాలను పునరుద్ధరించడం మాత్రమే కాకుండా.. గతంలో ఉన్న లెక్కలను సైతం కాశ్మీరీ పండిట్లు, హిందువులు బయటికి తీస్తున్నారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం ఆలయాల కోసం గతంలో ఉన్న 3,729 కనాల్స్ భూమిని కేటాయించినట్టు తెలుస్తోంది. గతంలో మాదిరిగా ముస్లింలు లేరు. గతంలో మాదిరిగా ప్రభుత్వాలు ఇబ్బంది పెట్టడం లేదు. మొత్తంగా చూస్తే జమ్ము కాశ్మీర్లో ఒకప్పటి వాతావరణం కనిపిస్తోంది. అందువల్లే గతంలో నిర్వహించినట్టుగానే జాతరలు,. వేడుకలు జరుపుకుంటామని కాశ్మీర్ హిందువులు, పండిట్లు పిలుపునిస్తున్నారు.. జమ్ము కాశ్మీర్ ప్రాంతంలో ముఖ్యంగా శ్రీనగర్లోని హిందువులు ఒకప్పుడు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో కృష్ణాష్టమి, శ్రీరామనవమి, దుర్గాష్టమి వంటి వేడుకలు ఘనంగా జరుపుకుంటామని కాశ్మీరీ పండిట్లు చెబుతున్నారు.వాస్తవానికి ఇలాంటి పరిస్థితి వస్తుందని ఇక్కడ వారు కలలో కూడా ఊహించలేదు. తాము తమ సొంత ప్రాంతాలకు వెళ్తామని కాశ్మీర్ పండిట్లు ఏమాత్రం అంచనా వేయలేదు. లాల్ చౌక్ ప్రాంతంలో జాతీయ జెండా ఎగురుతుందని ఏ భారతీయుడు కూడా అంచనా వేయలేదు. కానీ ఇప్పుడు అవన్నీ జరుగుతున్నాయి. ఒక ముక్కలో చెప్పాలంటే జమ్ము కాశ్మీర్ లో కాషాయ జెండా రెపరెపలాడుతోంది. ఇది మార్పునకు సంకేతం. రేపటి అందమైన భవిష్యత్తుకు సజీవమైన ముఖచిత్రం.

# త్రిష మరో జయలలిత అవుతుందా...



చెన్నై, మే 6,

తమిళనాడులో ఇప్పుడు సినీ నటి త్రిష హాట్ టాపిక్ గా మారారు. టీవీకే చీఫ్ విజయ్ కు దగ్గరగా ఉన్న త్రిష కూడా తమిళనాట రాజకీయ ప్రవేశం చేయనున్నారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అందులో భాగంగా విజయ్ రాజీనామా చేయనున్న తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గం నుంచి త్రిష పోటీ చేస్తారని, తర్వాత విజయ్ కేబినెట్ లో ఆమె కీలకమైన శాఖ ఉ ఒటుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే దీనికి సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటనలు రాకపోయినప్పటికీ విజయ్ విజయం తర్వాత త్రిష తమిళనాట ట్రెండింగ్ గా మారారు. విజయ్ విక్టరీ వెనక త్రిష ఉన్నారని పెద్దయెత్తున విజయ్ అభిమానులు ప్రచారం చేస్తున్నారు.టీవీకే అంటేనే త్రిష.. విజయ్ అంటూ సోషల్ మీడియాలో పోస్టులు కూడా కనిపిస్తున్నాయి. విజయ్ తాను పోటీ చేసిన తిరుచ్చి ఈస్ట్, పెరంబూర్.. ఈ రెండు చోట్లా విజయం సాధించారు. దీంతో తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గానికి రాజీనామా చేయాలని విజయ్ నిర్ణయించారు. ఆ ఖాళీ అయ్యే స్థానంలో ఎవరు పోటీ చేస్తారనేది ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది. ఈ స్థానంలో త్రిష పోటీచేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. గతంలో టిక్కెట్ల కేటాయింపు విషయంలోనూ టీవీకే నేతలు త్రిష ఇంటి వద్ద క్యూ కట్టినట్లు వార్తలు వచ్చాయి. దీన్ని బట్టి పార్టీలో ఆమె ప్రాధాన్యత ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. మరికొందరు మాత్రం విజయ్ తండ్రి ఎస్.ఏ. చంద్రశేఖరన్ బరిలో ఉంటారని చెబుతున్నారు. విజయ్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తుండగా త్రిష రాజకీయ అరంగేట్రంపై వస్తున్న వార్తలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. త్రిష విజయ్ మంత్రివర్గంలో హోంమంత్రిగా ఉంటారని కూడా వార్తలు వస్తున్నాయి. త్రిషకు అంత ప్రాధాన్యత ఇచ్చి విజయ్ కష్టాలు కొని తెచ్చుకుంటారా? లేక త్రిష కు రాజకీయాల్లో స్థానాన్ని కల్పించేందుకు మొగ్గు చూపుతారా? అన్నది త్వరలోనే తేలనుంది. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై టీవీకే నేతలు ఎవరూ పెదవి విప్పడం లేదు. విజయ్ కూడా ఈ ప్రచారాన్ని ఖండించకపోవడంతో త్రిష రాజకీయాల్లోకి రావడం ఖాయమన్న వార్తలు వినిపిస్తున్నాయి. మరి త్రిష పొలిటికల్ ఎంట్రీని కాలమే నిర్ణయించాల్సి ఉంటుంది.

# హైడ్రా చుట్టూ రాజకీయం

హైదరాబాద్, మే 6, (

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైడ్రా ను ఆయుధంగా చేసుకుని సీట్లు సాధించాలనుకుంటున్నారు. హైదరాబాద్ లాంటి చోట్ల మరోసారి దాదాపు క్లీన్ స్వీప్ చేయాలన్న ఉద్దేశ్యం కేసీఆర్ లో కనిపిస్తున్నట్లుంది. గత ఎన్నికల్లోనే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అత్యధిక స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. కాంగ్రెస్, బీజేపీలను



వెనకు నెట్టింది. మిగిలిన జిల్లాల్లో చతికిల పడిన కారు పార్టీ గత ఎన్నికల్లో హైదరాబాద్ లో వచ్చిన స్థానాలతోనే అత్యధికంగా గెలుచుకుని ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. కాంగ్రెస్ కు హైదరాబాద్ లో జనరల్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాలేదు. తర్వాత జరిగిన రెండు ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తుంది. ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి, మూసీ సుందరీకరణ కోసం అనేక ఆక్రమణలను తొలగిస్తుంది. పేదల నుంచి పెద్దల వరకూ ఎవరినీ వదిలిపెట్టకుండా ఆక్రమణలను గత ఒకటిన్నర సంవత్సరం నుంచి తొలగిస్తుంది. ఇందుకోసం ప్రత్యేకంగా హైడ్రాను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీని ఏర్పాటు చేసి దానికి ఐపీఎస్ అధికారి రంగనాథ్ ను నియమించింది. గత కొంత కాలంగా వేల కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంది. ఆక్రమణలను తొలగిస్తుంది.దీంతో హైడ్రా అంటేనే పేదలతో పాటు కొన్ని వర్గాల వారు, ఆక్రమణదారులు, చిరు దుకాణాల యజమానులు హడలి పోతున్నారు. అందుకే కేసీఆర్ తాను అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయిన వెంటనే తొలి సంతకాన్ని హైడ్రాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. జగిత్యాల సభలోనే కేసీఆర్ చేసిన ఈ ప్రకటన బీఆర్ఎస్ కు హైదరాబాద్ నగరంలో ఊపు తెస్తుందని భావిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో హైడ్రా పట్ల కొందరు అనుకూలంగా కూడా ఉన్నారు. ఆక్రమణలను తొలగించడం, పార్కు స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవడం తో కొన్ని కాలనీల ప్రజలు హ్యాపీగా ఉ న్నారు. మరి హైడ్రా రద్దు తొలి సంతకం కేసీఆర్ కు ఎన్ని సీట్లు తెచ్చిపెడుతుందన్నది చూడాలి. మరో వైపు మహానగరంలో 22 నెలలుగా హైడ్రా చేపట్టిన కూల్చివేతలకు సంబంధించి అనేక మంది పేర్లను ప్రకటించింది. కానీ మంగళవారం జరిగిన కూల్చివేతల్లో మాత్రం భిన్న వైఖరి కనిపించింది. కేవలం గంటల వ్యవధిలోనే పొంతనలేని ప్రకటనలు విడుదల చేసింది. సాక్షాత్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ పేరును మొదట ప్రకటనలో వెల్లడించి..ఆ వెంటనే ఆ కంపెనీ తరఫున ఉన్న వివరణను హైడ్రా అధికారిక వ్యాట్సాప్ గ్రూపులో పోస్టు చేశారు. అసలు ఆ క్రషర్‌కు రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధంలేదని నిరూపించే బాధ్యతను భుజాన వేసుకున్నారు. మరి.. ఇదే వైఖరి ఇతరులపై ఎందుకు ఉండదు? పైగా మంగళవారం హైడ్రా కూల్చిన క్రషర్లపై రెండు పర్యాయాలు ప్రకటనలు విడుదల చేసింది. ఇందులో పలు ప్రభుత్వ శాఖల ఫిర్యాదుల మేరకే తాము ఈ కూల్చివేతలు చేపట్టినట్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ చెప్పే వివరణ సమంజసమైతే అసలు ఆయా శాఖలు ఇచ్చిన ఫిర్యాదులో ఏముందనే వివరాలను మొదట ప్రకటిస్తామని చెప్పిన హైడ్రా ఆపై గోప్యత పాటించడమంటేనే 'దాల్‌మే కుచ్ కాలాహై!' అనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# ఎమ్మెల్సీ అనంతబాబుకు బిగిస్తున్న ఉచ్చు

కాకినాడ, మే 6

సంచలనం సృష్టించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చుట్టూ ఉచ్చు మరింత బిగుస్తోంది. ఈ కేసులో సాక్షులను బెదిరించారన్న అభియోగాలపై అనంతబాబును ఒకరోజు పోలీసు కస్టడీకి అనుమతిస్తూ కాకినాడలోని మొబైల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న అనంతబాబును పోలీసులు బుధవారం ఉ దయం కస్టడీలోకి తీసుకున్నారు. భారీ భద్రత నడుమ ఆయనను రోడ్డు మార్గంలో రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు తరలించారు. ఈ రోజు మొత్తం పోలీసుల విచారణ కొనసాగనుంది.డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను ప్రలోభపెట్టడం, వారిని బెదిరించడం ద్వారా కేసును పక్కదారి పట్టించేందుకు అనంతబాబు ప్రయత్నించారనేది ప్రధాన ఆరోపణ. ఈ నేపథ్యంలో కాకినాడలోని సర్పవరం పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులు ఆయనను విచారించనున్నారు. సాక్షులను ఎవరెవరి ద్వారా బెదిరించారు? దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు ప్రశ్నించనున్నారు. గతంలో విచారణ సమయంలో అనంతబాబు సహకరించలేదనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, ఈ ఒకరోజు కస్టడీని పోలీసులు అత్యంత కీలకంగా భావిస్తున్నారు.విచారణ అనంతరం ఆయనను తిరిగి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. ఎమ్మెల్సీ కస్టడీ వార్తతో కాకినాడలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గత వైసీపీ ప్రభుత్వ



హయాంలో ఈ కేసు విచారణ నెమ్మదిగా సాగిందన్న విమర్శలు ఉన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలన్న పట్టుదలతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. అనంతబాబు జైలులో ఉంటూనే తన అనుచరుల ద్వారా సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే సమాచారంతో పోలీసులు ఈ కస్టడీని కోరారు. సాక్షులు మాట మార్చకుండా ఉండేందుకు ఈ విచారణ అత్యంత కీలకం కానుంది. జైలు నుంచి లేదా బయట ఉన్న వ్యక్తులతో అనంతబాబు ఎవరితో మాట్లాడారు..? సాక్షులను వెళ్లిన బెదిరింపు కాల్స్‌కు, అనంతబాబు అనుచరులకు ఉన్న సంబంధంపై పోలీసులు టెక్నికల్ ఆధారాలను సేకరించినట్లు సమాచారం.

===========

# ఖమ్మం జిల్లాకు మహర్దశ

ఖమ్మం, మే 6, (

ఖమ్మం జిల్లాకు మహర్దశ పట్టనుంది. రూ.92.76 కోట్ల అంచనాతో అత్యాధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో రఘునాథపాలెం వద్ద 21.20 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇందులో ఫ్లడ్‌లైట్ల క్రికెట్ స్టేడియం, ఇండోర్ హాల్స్, స్విమ్మింగ్ పూల్ వంటి వసతులు ఉంటాయి. రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆమోదంతో ఈ ప్రాజెక్టు త్వరలోనే పట్టాలెక్కనుంది. ఇది పూర్తయితే హైదరాబాద్ తర్వాత ఖమ్మం అతిపెద్ద క్రీడా కేంద్రంగా అవతరించనుంది.అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తోంది. క్రీడలకు పెద్ద పీట వేస్తూ.. వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఫోకస్ పెట్టారు. అందులో భాగంగా.. ఖమ్మం జిల్లాలో అంతర్జాతీయ హంగులతో కూడిన భారీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులతో రూ.92.76 కోట్ల వ్యయంతో కూడిన సమగ్ర నివేదికను రూపొందించారు.ఖమ్మం శివార్లలోని రఘునాథపాలెం పరిధిలో నాగ్‌పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేను ఆనుకుని ఉన్న 21.20 ఎకరాల స్థలాన్ని ఈ స్పోర్ట్స్ హబ్ కోసం గుర్తించారు. ఈ కాంప్లెక్స్‌లో ప్రధాన ఆకర్షణగా రూ.15 కోట్లతో ఫ్లడ్‌లైట్లతో కూడిన క్రికెట్ స్టేడియంను నిర్మించనున్నారు. దీనివల్ల రాత్రివేళల్లోనూ డే-నైట్ మ్యాచ్‌లు నిర్వహించుకునే వీలు కలుగుతుంది. అంతేకాకుండా క్రీడాకారుల సౌకర్యార్థం అత్యాధునిక హాస్టల్ భవనం, జిమ్, గెస్ట్ హౌస్‌లను కూడా ప్రతిపాదించారు.కేవలం క్రికెట్‌కే పరిమితం కాకుండా, ఒలింపిక్ క్రీడలను ప్రోత్సహించేలా షూటింగ్ హాల్, ఆర్చరీ షెడ్, బాస్కెట్‌బాల్, వుషూ, బాక్సింగ్ హాల్స్ ఏర్పాటు చేయనున్నారు. బహుళ ప్రయోజన ఇండోర్ హాల్‌లో కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించవచ్చు. స్విమ్మింగ్ పూల్, ఫుట్‌బాల్ గ్రౌండ్, ఇండోర్, ఔట్‌డోర్ క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్ ఈ కాంప్లెక్స్ ప్రత్యేకతలు. పర్యావరణ హితంగా ఉండేలా ఇక్కడ సౌర విద్యుత్ ప్లాంట్‌ను కూడా ప్రతిపాదించడం విశేషం.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం బలోపేతం అవుతుండగా.. అదే గ్రామీణ యువతకు క్రీడల్లో రాణించే అవకాశం కల్పించడమే ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లక్ష్యం. జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో మంత్రి తుమ్మల ఇప్పటికే చర్చలు జరిపారు. ఈ ప్రతిపాదనలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ నుంచి త్వరలో అధికారిక ఆమోదం లభించనుంది.ఈ ప్రాజెక్టు సాకారమైతే హైదరాబాద్ తర్వాత ఖమ్మం నగరం రాష్ట్రంలోనే అతిపెద్ద క్రీడా కేంద్రంగా మారుతుంది. జాతీయ, అంతర్జాతీయ పోటీలకు వేదికగా నిలవడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు, యువత ఉ పాధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయి. ప్రస్తుతం ఉన్న సర్దార్ పటేల్ స్టేడియంపై రద్దీ తగ్గి, క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ లభిస్తుంది. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పీఆర్ ఈఈ మహేశ్ బాబు తెలిపారు.

# రెస్టారెంట్ సిబ్బందిపై రౌడీ ల దాడి

హైదరాబాద్ మే 6, (

సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల హల్చల్ కలకలం రేపింది. బిల్లు కట్టమని అడిగినందుకు రెస్టారెంట్ సిబ్బందిపై రౌడీ షీటర్లు ఏడుల ప్రసన్ రెడ్డి, ఏడుల యశ్వంత్ రెడ్డి వారి అనుచరులు కత్తులతో దాడి చేశారు. ఈ నెల 2వ తేదీన ఘటన జరిగింది. దాడి అనంతరం నిందితులు పరారీలో ఉన్నారు. గతంలో వనస్థలిపురంలో సొంత అక్క భర్త(లలిత్)ను ప్రసన్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి దారుణంగా హతమార్చారు. ఉ స్మృతాధికారుల పేర్లు చెప్పుకుని బార్లు మరియు రెస్టారెంట్లలో నిందితులు నయా దందా సాగిస్తున్నట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు

# సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని, బేడ బుడగ జంగం కులానికి తెలుగుదేశం పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం నంద్యాల వై ఎస్ ఆర్ నగర్ లోని బేడ బుడగ విద్యార్థుల వసతి గృహంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి కార్యక్రమంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ ను తాను చిన్నప్పటి నుంచి చూస్తున్న, తన కులం బాగుకోసం నిరంతరం పనిచేస్తున్నాడని అభినందించారు. పిల్లల భవిష్యత్ కోసం మనోహర్ లాంటి వారు అవసరం అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో రెండు సార్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపారని, తాను బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం రెండు సార్లు పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లానని, టీడీపీ మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు. భిక్షాటనతో సంచార జాతి బిడ్డల చదువుకు దూరంగా ఉంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రంలోనే మొట్ట మొదటగా ప్రత్యేకంగా బుడగ జంగాల అర్బన్ రెసిడెన్సీ వసతి నంద్యాలలో ప్రభుత్వ ఏర్పాటు మంచి పరిణామం అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో బేడ బుడగ జంగం కులానికి ఎస్ సి రిజర్వేషన్ కోసం కృషి చేయాలని, నంద్యాల వసతి గృహంకు ప్రభుత్వ స్థలం కేటాయించి శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని, అర్బన్ రెసిడెన్సియల్ వసతిని అర్బన్ పదం కాకుండా రెసిడెన్సియల్ గా మార్చుకు చర్యలు తీసుకువాలని, విద్యార్థులకు మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని కోరగా వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందించి జిల్లా కలెక్టర్ ద్వారా 40 సెంట్ల ప్రభుత్వ స్థలం వసతి గృహంకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేస్తున్నామని, భిక్షాటన మాని ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అవరోధించాలని, ఇక్కడ చదివి ఇటీవల 10 వ తరగతి పరీక్షల్లో 450 మార్కులు సాధించిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని, మీకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని టీచర్స్, విద్యార్థులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# హైదరాబాద్ ఎంఎంటీఎస్ సేవలను మరింత చేరువ

హైదరాబాద్, మే 6, (

హైదరాబాద్ ఎంఎంటీఎస్ సేవలను మరింత చేరువ చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే రెడీ అయింది. ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు అల్వాల్ లయోలా కాలేజీ, ఆనంద్‌బాగ్, మౌలాలీ క్వార్టర్స్ వద్ద మూడు కొత్త స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి రైల్వే బోర్డుకు పంపింది. ఘట్‌కేసర్– సనత్‌నగర్ సెక్షన్‌లో ఈ స్టేషన్లు రావడం వల్ల శివారు ప్రాంతాల ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి. త్వరలోనే వీటికి సంబంధించి కేంద్ర రైల్వే శాఖ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. పెరుగుతున్న హైదరాబాద్ నగర జనాభాకు అనుగుణంగా రవాణా వ్యవస్థను మెరుగుపరిచే క్రమంలో భాగంగా ఓటూ వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న వినతులను పరిగణనలోకి తీసుకున్న దక్షిణ మధ్య రైల్వే కొత్తగా మూడు స్టేషన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అల్వాల్ లయోలా కాలేజీ, ఆనంద్‌బాగ్, మౌలాలీ క్వార్టర్స్ సమీపంలో ఈ స్టేషన్లను నిర్మించేందుకు అవసరమైన సాధ్యాసాధ్యాల నివేదికను రైల్వే బోర్డుకు సమర్పించింది. ఘట్‌కేసర్ నుంచి సనత్‌నగర్ మధ్య ఎంఎంటీఎస్ రెండో దశ రైళ్ల రాకపోకలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఈ మార్గంలో కొత్త స్టేషన్ల అవసరం పెరిగింది. వాస్తవానికి పదేళ్ల క్రితమే ఈ సెక్షన్‌లో ఆరు స్టేషన్ల నిర్మాణం చేపట్టాలని ప్రణాళికలు రూపొందించారు. అల్వాల్ లయోలా కాలేజీ వద్ద స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానికులు, విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. దీనిపై స్పందించిన డివిజనల్ రైల్వే మేనేజర్ బృందం ఇటీవల సంబంధిత లెవల్ క్రాసింగ్‌ను సందర్శించి, స్టేషన్ నిర్మాణానికి ఉన్న సాంకేతిక అవకాశాలను పరిశీలించి నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపారు.

రైల్వే నిబంధనల ప్రకారం సబర్బన్ ప్రాంతాల్లో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక స్టేషన్ ఉండాలి. అయితే చర్లపల్లి నుంచి నేరేడ్‌మెట్ వరకు ప్రస్తుతం ఒక్క స్టేషన్ కూడా లేదు. దీనివల్ల మల్కాజిగిరి చుట్టుపక్కల నివసించే వేలాది మంది ప్రయాణికులు చర్లపల్లి లేదా నిజామాబాద్ మార్గంలో వెళ్లే రైళ్లను ఎక్కాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఆనంద్‌బాగ్‌లో కొత్త స్టేషన్ నిర్మిస్తే మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని కాలనీవాసులకు ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి వస్తాయి. మౌలాలీలోని రైల్వే క్వార్టర్స్ పరిసరాల్లో దాదాపు 2 వేలకు పైగా గృహాలు ఉన్నాయి. రైల్వే ఉద్యోగుల కుటుంబాలతో పాటు చుట్టుపక్కల ప్రైవేట్ కాలనీల ప్రజలకు ఈ ప్రాంతంలో స్టేషన్ లేకపోవడం పెద్ద లోటుగా మారింది. ఇక్కడ కొత్త స్టేషన్ నిర్మిస్తే వేలాది మందికి నేరుగా నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం దక్కుతుంది. కాగా, తెలంగాణ ప్రభుత్వం ఎంఎంటీఎస్ రెండో దశ పనుల కోసం తన వంతు నిధులను విడుదల చేస్తూ ప్రాజెక్టును వేగవంతం చేస్తోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్, శివారు ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం ద్వారా రోడ్లపై ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మూడు కొత్త స్టేషన్లు పూర్తయితే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అత్యంత చౌకైన, వేగవంతమైన రవాణా మార్గం అందుబాటులోకి వస్తుంది. రైల్వే బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

లోయోలా కాలేజీ స్టేషన్:

ఘట్‌కేసర్ ? సనత్‌నగర్ మధ్య ఎంఎంటీఎస్ రైళ్ల రాకపోకలు పెరగడంతో ఇక్కడ కొత్త స్టేషన్ అవసరం ఏర్పడింది. పదేళ్ల క్రితమే




ఈ సెక్షన్‌లో ఆరు కొత్త స్టేషన్లు నిర్మించాలని ప్రణాళికలు ఉన్నప్పటికీ, ప్రయాణికుల సంఘాల విజ్ఞప్తి మేరకు అధికారులు ఇటీవల లెవల్ క్రాసింగ్‌ను సందర్శించి నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపారు.

ఆనంద్‌బాగ్‌లో స్టేషన్..

నిబంధనల ప్రకారం సబర్బన్ ప్రాంతంలో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక స్టేషన్ ఉండాలి. ప్రస్తుతం చర్లపల్లి నుండి నేరేడ్‌మెట్ వరకు ఒక్క స్టేషన్ కూడా లేదు. మల్కాజిగిరి నివాసితులు రైళ్లు ఎక్కాలంటే నేరేడ్‌మెట్ లేదా చర్లపల్లి వెళ్లాల్సి వస్తోంది. ఆనంద్‌బాగ్‌లో స్టేషన్ ఏర్పాటైతే ఈ కష్టాలు తప్పుతాయి.

మౌలాలీ క్వార్టర్స్ సమీపంలో..

మౌలాలీలోని రైల్వే క్వార్టర్స్ వద్ద సుమారు 2 వేల నివాసాలు ఉన్నాయి. ఇక్కడ కొత్త స్టేషన్ నిర్మిస్తే, అక్కడి నివాసితులందరికీ ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి వస్తాయి.

## బాసర ఐఐఐటిలో విద్యార్థులకు నైపుణ్యాత్మక విద్యా బోధన అందించాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 05 (భారత శక్తి) బాసర ఐఐఐటీలో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు.

మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించి, యూనివర్సిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి సంబంధించిన విభాగాలు, మొత్తం విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న విద్యా విధానం, అధ్యాపకుల వివరాలు, వసతి సౌకర్యాలు, సదుపాయాలు, విద్యార్థులు సాధించిన విజయాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, క్యాంపస్ విద్యార్థులను ప్రపంచంతో పోటీపడే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా బోధనలో ఆధునిక, సులభతర పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధన సాగించాలని తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.

విద్యార్థులందరికీ ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యను అందించాలని పేర్కొన్నారు. నాణ్యమైన ఆహారం, సురక్షితమైన



త్రాగునీరు అందించాలని ఆదేశించారు. యూనివర్సిటీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

అనంతరం యూనివర్సిటీ అధికారులు జిల్లా కలెక్టర్ ను, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్‌లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

ఈ సమావేశంలో వర్సిటీ ఉపకులపతి గోవర్ధన్, డిఆర్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పవన్ చంద్ర, యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మే 06: కామారెడ్డి జిల్లా తాడ్వాయ్ మండలం కేంద్రంలో ఏంద్రియల్ గ్రామ శివారులో రైతు బొక్క హన్మాండ్లు మూడున్నర ఎకరాలలో సాగు చేస్తున్న అయిల్ ఫామ్ తోటను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. తోటలో మొక్కల పెరుగుదల, నిర్వహణ విధానాలు, సాగు పద్ధతులను పరిశీలించిన కలెక్టర్ పంట అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రైతు బొక్క హన్మాండ్లు మాట్లాడుతూ, 2022 సంవత్సరంలో మూడున్నర ఎకరాలలో అయిల్ ఫామ్ పంటను ప్రారంభించినట్లు తెలిపారు.

మూడున్నర ఎకరాలలో అయిల్ ఫామ్‌తో పాటు అంతర్ పంటలుగా కూరగాయలు, సోయా, ఆకుకూరలు, పండ్ల తోటలను సాగు చేస్తూ ఏడాదికి సుమారు రూ.1.20 లక్షల ఆదాయం పొందుతున్నట్లు తెలిపారు.

అయిల్ ఫామ్ సాగుకు ఉద్యానవన శాఖ ద్వారా గత నాలుగు సంవత్సరాలుగా ఎకరానికి రూ. 4,200 చొప్పున సబ్సిడీ అందించడంతో పాటు డ్రిప్ పరికరాలు కూడా మంజూరు చేసినట్లు రైతు వివరించారు.

ప్రభుత్వ సహకారంతో సాగు ఖర్చులు తగ్గి, దిగుబడి పెరిగిందని పేర్కొన్నారు.

ప్రస్తుతం అయిల్ ఫామ్ పంట ధర టన్నుకు సుమారు రూ.23,000 ఉండగా, ఎకరానికి 10 నుంచి 12 టన్నుల వరకు దిగుబడి ఉంటుందని రైతు ఆనందం వ్యక్తం చేశారు.



దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటగా అయిల్ ఫామ్ రైతులకు మంచి ఆదాయ వనరుగా మారుతోందన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ డిమాండ్ ఉన్న వాణిజ్య పంటలు, అంతర్ పంటల సాగు ద్వారా రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సాంకేతిక సలహాలను వినియోగించుకొని మరిన్ని రైతులు అయిల్ ఫామ్ సాగుపై ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎస్ఓ జ్యోతి, సిపిఓ, డిఎల్ పిఓ, ఎమ్మార్వో , ఎంపీవో, సర్పంచ్ సంబంధిత శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్ఫలితాలు ఇస్తున్న భైంసా ప్రజావాణి ఫిర్యాదు దారులతో కిక్కిరిసిన భైంసా ఎస్పీ క్యాంపు ఆఫీస్




నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 06(భారత శక్తి)జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ను కలిసి సమస్యలను విన్నవించుకునేందుకు భారీగా పోటెత్తిన ఫిర్యాదు దారులుభైంసా క్యాంపు ఆఫీస్ లో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదు దారులు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ను కలిసి సమస్యలను విన్నవించుకునేందుకు ప్రజలు భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయానికి పోటెత్తారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎస్పీకి తెలియజేయాలనే ఉద్దేశంతో భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి 16 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను విన్నవించేందుకు భైంసా క్యాంపు రావడం జరిగింది. దీంతో క్యాంపు ఆఫీస్ మొత్తం ఫిర్యాదు దారులతో నిండి పోయింది.ఈ సందర్భంగా లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ప్రతి ఒక్క ఫిర్యాదుదారుడి సమస్యను ఎంతో ఓర్పుతో, శ్రద్ధగా విని,సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే విచారణ జరిపి, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా పనిచేయాలని, బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తమ సమస్యలను నేరుగా వినిపించుకునే అవకాశం కల్పించినందుకు ఫిర్యాదుదారులు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల కు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఐటీడీఏ పీవో.



నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే (భారత శక్తి) ఐటీడీఏ పీవో మంద మకరందు బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు.

అనంతరం ఇరువురు సమావేశమై జిల్లాలో ఐటీడీఏ పరిధిలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా అంశాలపై చర్చించారు.


## బొడ్రాయి, పెద్దమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ(భారత శక్తి)మే6: ఐనవోలు మండలం గర్నేపల్లి గ్రామంలో బొడ్రాయి, ధ్వజస్థంభం, కట్టమైసమ్మ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జఫర్ గడ్ మండలం కునూరు గ్రామంలో పెద్దమ్మ తల్లి మరియు ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలలో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న హోమం కార్యక్రమంలో పాల్గొని పెద్దమ్మ, ఎల్లమ్మ తల్లి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్నేపల్లి గ్రామంలో గ్రామస్తులంతా కలిసి బొడ్రాయి, ధ్వజస్తంభం, కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇదే విధంగా గ్రామ అభివృద్ధిలో కూడా గ్రామస్తులంతా కలిసి కట్టుగా ఉండాలని సూచించారు. ఇప్పటికే గర్నేపల్లి గ్రామ అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేసుకున్నామని తెలిపారు. గర్నేపల్లి నుండి తిడుగు, సాగరం మీదుగా బిటీ రోడ్డు, గర్నేపల్లి నుండి కూనూరు వరకు బిటీ రోడ్డు నిర్మాణానికి త్వరలోనే మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామంలో అంతర్గత సిసి రోడ్లతో పాటు బొడ్రాయి వద్ద సిసి ఫ్లాట్ ఫామ్ నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. పెద్దమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు కునూరు గ్రామ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. గ్రామస్తుల కోరిక మేరకు సబ్ స్టేషన్ నుండి పెద్దమ్మ తల్లి ఆలయం వరకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. నెల రోజులలోపు ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి 10లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కూ నూరు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత నాది అని అన్నారు. గ్రామ దేవతల దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లు రోజా ఆశోక్, దేవేంద్ర మల్లారెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## 2 లక్షల రూపాయలు రైతుల మృతుల కుటుంబాలకు వ్యక్తిగత సహాయం : ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 6 ( భారత శక్తి ) :మంచిర్యాల జిల్ల లక్సెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి ఈదురుగాలలు బీభత్సం సృష్టించాయి. రైతులు తమ వడ్లు వర్షానికి తడవకుండా కాపాడుకునేందుకు కల్లాల వద్దకు పరుగులు తీశారు. అనంతరం పక్కనే ఉన్న రేకుల షెడ్డులోకి వెళ్లి నిలబడగా బలమైన గాలులకు అది కుప్పకూలింది. దీంతో నలుగురు రైతులు తీవ్ర గాయాలతో మృతిచెందారు.ప్రమాద ఘటనపై మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తక్షణమే స్పందించి, రైతుల మృతి అత్యంత విషాదకరమని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు, ప్రమాదంలో మరణించిన నలుగురు రైతుల కుటుంబాలకు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయం కింద ఒక్కొక్కరికి రూ.2 లక్షల తక్షణ సహాయం అందజేస్తానని ప్రకటించారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం 5లక్షల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఆ రైతుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.



# ఐ.ఐ.టి, మెయిన్స్ ఫలితాలలో “అల్ఫోర్స్” కు అద్భుత ర్యాంకులు

కరీంనగర్ బ్యూరో, మే 6 (భారతశక్తి)

ఐఐటి, జేఈఈ (మెయిన్స్) బి.ఆర్చ్, బి ప్లానింగ్ 2026 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.




B.Arch లో ఎస్. శ్రీహిత 174 వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా, పటేల్ అక్షయ 189,, డి. తనుశ్రీ 227 , వి. రితిక 287,, ఎస్. ఆధ్య 319, టి. వెంకట నిహిత్ 903, సి. హెచ్. భీమ 1107, ఆర్. నేహగాయత్రి 1719, పి. శ్రీనిధి 1776, పి. హర్షిణి 2325, ఉమైరా సన్నున్ 2626, పి. అక్షయప్రియ 2786 వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింపజేశారు. B.Planning లో వి. ప్రణతి 858, పి. క్రిష 1281, ఎమ్. వివేక్ రెడ్డి 1554, ఎమ్. షాలిని 1757, రహీన్ ఉమేద 2448, జి. మహాలక్ష్మి 3053, పి. ఆదిత్యలక్ష్మి 3122 వ ర్యాంకులు సాధించారు. రాబోయే IIT (Adv) పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇస్తున్నామనీ. పటిష్ట ప్రణాళికతో విద్యా భోధన నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని చైర్మన్ నరేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రతి సంవత్సరము IIT, NEET, EAPCET పోటీ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు IIT - JEE (MAIN) B.Arch & B.Planning – 2026 ఫలితాలలో ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను, తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

# నూతనంగా ఎన్నికైన రాయిలాపూర్ మత్స్య పారిశ్రామిక సహకారశాఖ సంఘం

కౌడిపల్లి మండల్, మే 06 (భారతశక్తి )

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల్ రాయలపూర్ గ్రామంలో మత్స్య శాఖఅధికారి ఎల్.శంకర్ ఆధ్వర్యంలో రాయిలాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కు ఎన్నికలు నిర్వహించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా దొంతుల యాదయ్య,ఉపాధ్యక్షుడిగా గాజుల శ్రీను, కార్యదర్శి మన్నె రాజేశ్వరరావు, డైరెక్టర్లు ఉప్పరి విట్టల్, చింతలగారి కుమార్,చింత చంద్రయ్య,రాముని దుర్గయ్య, గాజుల కిష్టయ్య, నీలం నర్సింలు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయిలాపూర్, వెంకట్రావుపేట్ ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన మత్స్య సహకార సంఘం రాయిలాపూర్ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.




ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మత్స్యశాఖ అధ్యక్షులు దొంతుల యాదయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉ ఒదని భవిష్యత్తులో మచ్చ శాఖ ద్వారా రాయలపూర్ గ్రామ మచ్చ పారిశ్రామిక సహకార సంఘం కు నా వంతు సేవల్ని అందించి సంఘాన్ని అభివృద్ధి చేయుటకు నా శాయశక్తుల కృషి చేస్తా అన్నారు.

# హనుమాన్ శోభాయాత్ర.... హిందూ ధర్మమే దేశానికి రక్ష..

## మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

కరీంనగర్, మే 6(భారతశక్తి): హిందూ ధర్మమమే దేశానికి రక్ష అని, అందుకోసమే హనుమాన్ శోభయాత్రను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. హిందూ యాత్రలు చేసినపుడే ధర్మం నాలుగు పదాలపై నడుస్తుందని గుర్తుచేశారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హనుమాన్ భారీ విగ్రహాలు, గేరెల్లా , మహిళా కోలాటాలు మహిళా వాయిద్యాలు , భర్త నాట్యం లో పాల్గొనే మాట్లాడారు.



# ధాన్యంలో కోతలకు ఎమ్మెల్యే మేడిపల్లి బాధ్యత వహించాలి

## గంగాధర చౌరస్తాలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో

కరీంనగర్, మే 6(భారతశక్తి):చొప్పదండి నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తాలు పేరుతో అదనపు ధాన్యం తూకం వేస్తున్న దోపిడీకి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధ్యత వహించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గంగాధర చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి బీజేపీ నాయకులు రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై, స్థానిక యంత్రాంగంపై నిప్పులు చెరిగారు.నాణ్యమైన ధాన్యాన్ని కూడా కావాలనే ‘బి–గ్రేడ్’గా మారుస్తూ, క్వింటాల్‌కు రూ. 20 చొప్పున ధరలో కోత విధిస్తున్నారని మండిపడ్డారు. చొప్పదండి నియోజకవర్గంలో రైతులను నిలువునా ముంచే కొత్త తరహా దోపిడీకి తెరలేపారని ఆయన ఎద్దేవా చేశారు. ఉద్దేశపూర్వకంగానే కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని, దీనివల్ల 17% ఉండాల్సిన తేమ శాతం 11%కి పడిపోయిందన్నారు. దీనివల్ల రైతులు క్వింటాల్‌కు అదనంగా 6 కిలోల ధాన్యాన్ని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్‌సీఐ నిబంధనల కంటే తాలు తక్కువగా ఉన్నప్పటికీ, అధికార పార్టీ అండతో మిల్లర్లు చెలరేగిపోతున్నారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో ఏ ఒక్క తహసీల్దార్ కొనుగోలు కేంద్రాలను సందర్శించకపోవడం వెనుక ఉన్న మర్మమేంటని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్ల పాలనలో సంచికి 5–6 కిలోల తరుగు తీసి రైతులకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు అదే పని చేస్తున్న కాంగ్రెస్‌ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎలాంటి తరుగు కోతలు లేకుండా ధాన్యం,కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను వెంటనే రెట్టింపు చేయాలనీ డిమాండ్ చేశారు.నాణ్యమైన ధాన్యాన్ని బి–గ్రేడ్ కింద కొంటున్న మిల్లర్లపై, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులపై చీటింగ్ కేసులు నమోదు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.రైతు ప్రయోజనాలను గాలికొదిలేస్తే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు అన్నాడి కృష్ణారెడ్డి వైద రామానుజం, పేరుక శ్రవణ్ కుమార్, దూలం కల్యాణ్, కోల అశోక్, ఎడవల్లి శశిధర్ రెడ్డి, జిల్లా కిసాన్, మల్యాల వినయ్ సాగర్, గుండెల్ని మల్లేశం, గంకిడి చంద్రారెడ్డి, ఉప సర్పంచులు గుండారపు మధు, గాలిపెల్లి శ్రీనివాస్, చంద్రశేఖర్, వినుకొండ నరసింహారెడ్డి, సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు, ఆకుల మనోహర్, రేండ్ల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్ ,బొమ్మ కంటి రాజిరెడ్డి,గుండె వెంకటేష్ సుద్దాల వంశీకృష్ణారెడ్డి,పృథ్వీ గౌడ్, దయ్యాల ప్రణయ్, పుల్కం లక్ష్మణ్, రావుల సత్యనారాయణ, రేగుల భార్గవ్, గరిగంటి సుమన్, సుంకరి అనిల్,

వోడ్నాల రాజు, బత్తిని శ్రీధర్,దాసరి ఆంజనేయులు, తుమ్ కరుణాకర్, పలమారి శ్రీనివాస్ ,సర్వ వినోద్, చిందం ఆంజనేయులు దేశెట్టి శ్రీనివాస్, మిట్ట గోపి, వేముల గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి కార్లు...250 బస్సుల్లో జన సమీకరణ

## నాలుగు రోజులుగా కేంద్ర మంత్రి కరీంనగర్ లో మకాం

### పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులతో మంతనాలు

### రేపు ముషీరాబాద్ అసెంబ్లీ నేతలతో బండి భేటీ

### ఎల్లుండి బైక్ ర్యాలీ, పాదయాత్రతో సభకు ఆహ్వానించేలా ప్రణాళిక

కరీంనగర్ బ్యూరో, మే 6(భారతశక్తి)

దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈనెల 10న సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభను భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. చుట్టు పక్కల జిల్లాల నుండి భారీ ఎత్తున జనాన్ని సమీకరించే పనిలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. గత నాలుగు రోజులుగా కరీంనగర్ లోనే మకాం వేసి ఇతర కార్యక్రమాలను పక్కనపెట్టి పార్టీ నేతలతో జన సమీకరణపై సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల వారీగా వార్డు సభ్యులు, ఉప సర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు. మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేశారు.

సమీకరణకు ఇంచార్జీల నియామకం

మరోవైపు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, కంటెస్టెట్ కార్పొరేటర్లతోనూ సమావేశాలు నిర్వహించారు. జిల్లాల వారీగా మండలాల అధ్యక్షులతో, జిల్లా అధ్యక్షులతోనూ భేటీ అయ్యారు. గ్రామాలు, మండలాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల వారీగా జన సమీకరణ లక్ష్యాన్ని నిర్దేశించారు. మండలాల వారీగా జన సమీకరణపై ఇంఛార్జీలను నియమించారు. అట్లాగే మోదీ సభకు జన సమీకరణ విషయంలో రాష్ట్ర నాయకత్వం జిల్లాల వారీగా ఇంఛార్జీలుగా నియమించిన సంగతి తెలిసిందే. అందులో భాగాం కరీంనగర్ జిల్లా ఇంఛార్జీగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, సిరిసిల్ల జిల్లా ఇంఛార్జీగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి సైతం జిల్లాల వారీగా పార్టీ నేతలతో మీటింగ్ నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని బస్సులు కావాలి? ఎన్ని కార్లు కావాలనే వివరాలను నేతల నుండి వివరాలు తీసుకున్నారు.

ప్రత్యేక దృష్టి

జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా నేతల ఇచ్చిన వివరాల ప్రకారం... కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి వెయ్యి కార్లు, 250 బస్సులను ఏర్పాటు చేసి వేలాది మందిని మోదీ సభకు తరలించాలని నిర్ణయించారు. దీంతోపాటు మోదీ సభకు తరలివచ్చేందుకు చాలా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా



తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పార్టీ నేతల నుండి సమాచారం రావడంతో వారికి రవాణా, మంచి నీళ్లు, భోజన సదుపాయలు కల్పించి మోదీ సభకు తీసుకురావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ సభకు జన సమీకరణ విషయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచేలా జనాన్ని సమీకరించాలని సూచించారు.

రేపు సికింద్రాబార్, ముషీరాబాద్

మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రేపటి నుండి సికింద్రాబాద్ లోనే మకాం వేయనున్నారు. పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభకు సిటీ నుండే భారీ ఎత్తున జనాన్ని సమీకరించడంపైనే ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

అందులో భాగంగా రేపు ఉదయం 11 గంటలకు ముషీరాబాద్ అసెంబ్లీ నేతలతో బర్కత్ పురాలోని సిటీ కార్యాలయంలో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి ఓబీసీ జాతీయ మోర్చా అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ లక్ష్మన్ సైతం హాజరుకానున్నారు. అట్లాగే సాయంత్రం 5 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలోని సురభి గార్డెన్స్ లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం కానున్నారు. అట్లాగే ఎల్లుండి పార్టీ కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు.

ఇంటింటికి వెళ్లి ఆహ్వానం

సాయంత్రం పాదయాత్ర ద్వారా ఇంటింటికీ వెళ్లి సభకు ఆహ్వానించేలా షెడ్యూల్ రూపొందించారు. మరోవైపు సిటీలోని బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు, నాయకులంతా తమ తమ డివిజన్ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి మోదీ సభకు ఆహ్వానించాలని పార్టీ నేతలకు కేంద్ర మంత్రి సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం.

జనగామ(భారత శక్తి)మే 6: స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని సిరిపురం గార్డెన్స్ లో జరిగిన స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామ వాస్తవ్యులు సముద్రాల యాదగిరి గౌడ్ కుమారుని వివాహ వేడుకకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. జనగామ జిల్లా ఆలేరు రోడ్డు లోని ఏ.ఎన్.ఆర్ గార్డెన్స్ లో జరిగిన లింగాల ఘనపూర్ ఈనాడు పత్రిక జర్నలిస్ట్ కర్రె వీరయ్య కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం ఈ.ఆర్.ఎల్ గార్డెన్స్ లో జరిగిన జఫర్ గడ్ మండలం ఉప్పుగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకెలపల్లి రాజు యాదవ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన



దంపతులకు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏండ్రియల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ( భారత శక్తి ప్రతినిధి) మే06: కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో ఏండ్రియల్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.

గ్రామంలోని లబ్ధిదారురాలు పడమటి కౌసల్య నిర్మించుకుంటున్న ఇంటి పనులను సందర్శించి నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా ఇళ్లను పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసుకోవాలని తెలిపారు.

లబ్ధిదారురాలు పడమటి కౌసల్యను కలెక్టర్ ఇంతకు ముందు ఎక్కడ నివాసం ఉండేవారని, ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితులు, ఇంటి నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో సొంత ఇల్లు కల నెరవేరుతోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో గుడిసెలు లేకుండా, ప్రతి కుటుంబం పక్కా ఇంటిలో నివసించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పి డి హౌసింగ్ విజయపాల్, సంబంధిత అధికారులు, ఎమ్మార్వో, గ్రామ సర్పంచ్ స్థానికులు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీ అమలు చేశాం

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మే6:హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించిందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రైతు రుణమాఫీ వంటి కీలక నిర్ణయాలను అమలు చేశామని తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేకపోయింది. ఇప్పుడు రెండేళ్లలోనే అమలు చేస్తున్న మా ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదు అని అన్నారు.రాష్ట్రంలో అశాంతి సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి చర్యలను ప్రభుత్వం సహించబోదని హెచ్చరించారు.

కేటీఆర్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి. అసత్య ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు అని విమర్శించారు. అవసరమైతే ప్రజల ముందు ఓపెన్ చర్చకు సిద్ధమని, రైతులకు ఎవరు ఏమి చేశారో చర్చిద్దామని సవాల్ విసిరారు.రైతు రుణమాఫీ 80 శాతం పైగా పూర్తి చేశాం. ధాన్యం కొనుగోలు వ్యవస్థను మెరుగుపరచి రైతులకు న్యాయం చేస్తున్నాం అని తెలిపారు.గతంలో రైతులకు నకిలీ విత్తనాల సమస్యలు, కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.

ఎయిర్‌పోర్ట్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వంటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లామని తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం అభివృద్ధి వేగంగా జరుగుతోందని అన్నారు.

ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. నిర్మాణాత్మక సూచనలు ఇస్తే స్వాగతిస్తాం. కానీ అసత్య ప్రచారం, అవమానకర వ్యాఖ్యలు చేస్తే కఠినంగా ఎదుర్కొంటాం అని హెచ్చరించారు.

ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ నాయకులు, డీసీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెళ్లికి ముందే భరోసా...

## ఎన్నికల హామీ నిలబెట్టుకున్న రవీందర్ సింగ్..

### తల్లితండ్రులకు 25వేల నగదు, దుస్తులు అందజేత

కరీంనగర్ బ్యూరో, మే 6(భారతశక్తి)

కరీంనగర్ నగర రాజకీయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పేరొందిన 58వ డివిజన్ కార్పొరేటర్, మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తన ప్రత్యేకతను చాటుకొన్నారు. మొన్న జరిగిన నగర పాలక సంస్థ ఎన్నికల్లో డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీని కేవలం మాటలకే పరిమితం కాకుండా, పెళ్లికి ముందుగానే ఆడబిడ్డ ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి, కుటుంబ సభ్యులను ఆదరిస్తూ తన మానవీయతను చాటుకొన్నారు. నగరంలోని 58వ డివిజన్‌కు చెందిన సుజాత--త్యాగరాజు దంపతుల కుమార్తె ప్రణీత వివాహం మే 13న జరిగే శుభకార్యానికి ముందుగానే తన స్వగృహానికి ఆహ్వానించి రవీందర్ సింగ్ సతీమణి సర్దార్ గోల్డీ బల్బీర్ కౌర్ కలిసి ఆశీర్వదించి, మాట ప్రకారం రూ.25,000 నగదుతో పాటు దుస్తులను కట్నంగా అందజేయాగ పెళ్లి కుమార్తె తల్లితండ్రులు పెళ్లి పత్రికను రవీందర్ సింగ్ దంపతులకు అందజేసి పెళ్లికి ఆహ్వానించారు.

ఆప్యాయంగా పలుకరించి

ఈ సందర్భంగా నూతన వధూవరులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండాలని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో సన్నిహితంగా మాట్లాడుతూ సమస్యలను తెలుసుకొన్నారు. ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రవీందర్ సింగ్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే నాకు అతిపెద్ద బలం. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నా బాధ్యత. ప్రజలు నమ్మి ఎన్నుకున్నారనీ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం రాజకీయ నాయకుడి కర్తవ్యమై ఉండాలి అని స్పష్టం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడి సంతోషంలో భాగస్వామ్యం కావడం నిజమైన ప్రజా సేవ అని పేర్కొన్నారు. నగర ప్రజలు తనపై ఉంచిన విశ్వాసంతో వరుసగా ఆరు సార్లు కార్పొరేటర్‌గా గెలిపించారని గుర్తుచేస్తూ, ఆ నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటానని అన్నారు.

డివిజన్ ప్రజల సంతోషం

డివిజన్ ప్రజలు, పెళ్లి కుమార్తె తల్లితండ్రులు వారి సంతోషాన్ని ఈ విధంగా పంచుకున్నారు. పెళ్లికి ముందే స్వయంగా వెళ్లి పలకరించి సహాయం చేయడం అరుదైన విషయం అని, ఇది నిజమైన ప్రజా నాయకత్వానికి నిదర్శనమని ప్రశంసించారు.

మాటలు కాదు... మనసుతో, ప్రేమతో ప్రజల ఆత్మీయ బంధం కొనసాగించే నాయకుడిగా రవీందర్ సింగ్ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారనీ కొనియాడారు.

# ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తా..

## సత్వరం పనులు పూర్తి చేయ్యాలని అధికారులను ఆదేశిస్తా: మంత్రి సీతక్క

ములుగు జిల్లా ప్రతినిధి, మే 06 0(భారత శక్తి): ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులు మొదలుపెడితే నిధులు మంజూరు చేసే బాధ్యత తనది అని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ –శిశు సంక్షేమ, మంచినీటి సరఫరా శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం లేకపోవడం శోచనీయమని, భవన నిర్మాణం కోసం 2024 శంకుస్థావన చేసినవ్పటికీ నేటికీ వనులు ప్రారంభించకపోవడం బాధాకరమై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలోని నాయకులు భవన నిర్మాణం చేపట్టాలని, ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు గత రెండు సంవత్సరాల క్రితం ఆదేశాలు యజారీ చేసినప్పటికీ నేటికీ పనులు ప్రారంభం కాకపోవడం ఎవరి నిర్లక్ష్యమేమోనని తెలియడం లేదని అన్నారు. జిల్లా కేంద్రంలో పాత్రికేనామయులలో సమైక్యత లేకపోవడం గ్రూపులు ఏర్పాటు



చేసుకోవడం వలన భవన నిర్మాణ వనులలో జావ్యం జరుగుతున్నదని, ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జాక్ జిల్లా కన్వీనర్ గుర్రపు శ్రీధర్, గౌరవ అధ్యక్షులు జినుకల ప్రభాకర్, కో- కన్వీనర్ ఎనగందుల కుమార్, సంఘ రంజిత్, చల్ల గురుకుల రాజు వర్ధన్, పాత్రికేయులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి.ఎల్. సంగీత

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, మే 06:

సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా టి.ఎల్. సంగీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెవెన్యూ శాఖ అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె సన్నిహితంగా పరిచయం చేసుకున్నారు.అడిషనల్ కలెక్టర్‌గా జిల్లా అభివృద్ధి, రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని టి.ఎల్. సంగీత తెలిపారు.



# రాయిలాపూర్ తాండాలో నూతనంగా నిర్మించిన జగదాంబ సేవలాల్ మహారాజ్ ఆలయాని దర్శించుకున్న నీలం మధు ముదిరాజ్

మెదక్ జిల్లా, మే 06 (భారత శక్తి ): మెదక్ జిల్లా కౌడిపల్లి మండల్ రాయిలాపూర్ తాండాలో నూతనంగా నిర్మించిన శ్రీ జగదాంబ సేవాలాల్ మహారాజ్ దేవాలయానికి మెదక్ పార్లమెంట్ ఇన్చార్జ్ నీలశీ మధు ముదిరాజ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని సేవలల్ మహరాజ్ ని దర్శించుకున్నారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీ జగదాంబ సేవాలాల్ మహారాజ్ నిండు ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో, సుఖ సంతోషంగా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు. నూతనంగా నిర్మించిన గుడికి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా తండావాసులు సంతోషం వ్యక్తం చేస్తూ వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.



# కెటిఆర్...రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలి

## 12ఏళ్ళుగా బిజెపి రాష్ట్రానికి చేసిందేంటి...?

### వివక్ష పూరితంగా తెలంగాణకు అన్యాయం చేస్తిరీ

### ప్రోటోకాల్లో ప్రధాన మంత్రికి స్వాగతం పలుకుతాం: రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం

కరీంనగర్ బ్యూరో, మే 6(భారతశక్తి)దేశ రాజకీయాల్లో మానవతా హృదయం ఉన్నవారుగా రాహుల్ గాంధీ నిలుస్తారని, వెంటనే బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలు వెనక్కితీసుకొని, బేషరతుగా క్షమాపణ చెప్పాలి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. తెలంగాణకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా స్వాగతం పలుకుతాం, అది రాజకీయ వ్యవస్థీకృత విధానంలో భాగమే అన్నారు. బుధవారం హుస్నాబాద్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 12 సంవత్సరాలుగా రాష్ట్రానికి ఏం చేశారనీ.. గత 10 సంవత్సరాలుగా కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కేంద్రాన్ని నిధులు ఎందుకు అడగలేదనీ ప్రశ్నించారు.ఫెడరల్ సిస్టమ్ లో ముఖ్యమంత్రి ప్రధాన మంత్రి అనే సంబంధాలు లేకుండా రాజకీయంగా దూరం చేశారనీ, మేము ప్రధానమంత్రి నుండి ప్రతి కేంద్ర మంత్రి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు వెళ్ళి మాకు కావాల్సిన అంశాలపై వినతులు ఇస్తున్నామని చెప్పారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు మీకు ప్రాతినిధ్యం వహిస్తున్నారనీ నిధులపై వివక్ష ఎందుకన్నారు.ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని కాకినాడ లో అన్నది మీరు కాదా..? రెండు రాష్ట్రాలు ఇచ్చినప్పుడే తెలంగాణ ఇచ్చి ఉంటే ఇంత మంది చనిపోయే వారా..? అని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ తెలంగాణ ద్రోహి తెలంగాణ ఇచ్చిన తర్వాత పార్లమెంట్ వేదికగా బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ ఏర్పడింది. పార్లమెంట్ లో బిల్లు పాస్ అయి రాష్ట్రపతి ఆమోదం పొందితే తెలంగాణ పాకిస్తాన్ విభజన తో ఒక వెదవ



పోల్చుతున్నాడనీ చెప్పారు.అభివృద్ధి లో తెలంగాణ ను అగ్రగామిగా తీసుకుపోతున్న రేవంత్ రెడ్డిపై ఇస్తారితీన మాట్లాడుతున్నారనీ గుర్తుచేశారు. ధాన్యం కొనుగోలు మొక్కజొన్న , వరి కొనుగోలుకు సంబంధించి ప్రతిరోజూ ముఖ్యమంత్రి ,సంబధిత శాఖ మంత్రి ,చీఫ్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ లతో సమీక్షిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రైతు ప్రభుత్వం ప్రతి గింజ కొంటుంది.మేము ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేశాం.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేసిన దేశంలో ఏకైక ప్రభుత్వం తెలంగాణ అన్నారు.గత ప్రభుత్వం మాదిరి లక్ష రూపాయల ఐదు సార్లు విడతల వారిగా వడ్డీకి కూడా సరిపోని విధంగా చేయలేదు. వ్యవసాయంపై సదస్సు లు నిర్వహిస్తూ రైతులకు శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం.రైతులకు సబ్సిడీ ద్వారా అధునాతన యంత్రాలు అందిస్తున్నాం. రైతు భరోసా ఇస్తున్నామన్నారు .రాహుల్ గాంధీ నీ విమర్శిస్తే మీకు ఏదో ఖ్యాతి దొరుకుతుంది అనుకుంటే అది దురదృష్టకరం.వరంగల్లో రైతు ఫెయిల్యూర్స్ మీద మీటింగ్ పెట్టే హక్కు మీకుంది. రైతులకు మీరేం చెప్పారు, మీరేం చేశారనీ చెప్పారు.

# పోరుమామిళ్లలో ఆర్యవైశ్య సంఘం బహిష్కరణపై నిరాహార దీక్ష

## కమిటీ చర్యలపై వివాదం -- కోర్టుకు వెళ్లనున్న హ్యూమన్ రైట్స్

### వైసీపీ నాయకుడి తప్పును ప్రశ్నించినందుకే నా ఈ తంతు: సత్య నారాయణ

పోరుమామిళ్ల (భారత శక్తి ప్రతినిధి)మే 06:

పోరుమామిళ్ల పట్టణంలో ఆర్యవైశ్య సంఘం తీసుకున్న బహిష్కరణ నిర్ణయంపై వివాదం రగులుతోంది. సంఘం నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా గొర్ల మందుల సత్యనారాయణ నిరాహార దీక్షకు దిగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ




సందర్భంగా ప్రింట్,మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, హ్యూమన్ రైట్స్ సభ్యుల సమక్షంలో ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు.

సత్యనారాయణ ఆరోపణల ప్రకారం గతంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో జరిగిన చిన్నపాటి వివాదాన్ని కారణంగా చూపుతూ సంఘం శాశ్వత గౌరవాధ్యక్షుడు గుబ్బ చంద్రశేఖర్ మరియు కమిటీ సభ్యులు తనపై కక్ష సాధింపుకు దిగారని తెలిపారు. అసలు వివాదానికి సంబంధం లేని తనను మధ్యలో జోక్యం చేసుకున్నాడనే కారణంతో బహిష్కరించడం అన్యాయమని అన్నారు.

తరువాత సంఘం నిర్ణయాలపై స్పష్టత కోసం 259 మంది సభ్యులతో సంతకాలు సేకరించి జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరినా కమిటీ పట్టించుకోలేదని తెలిపారు. దీంతో తనపై అన్యాయం జరుగుతోందన్న మనస్థాపంతో ఆత్మహత్యాయత్నం చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

దసరా సందర్భంగా జరిగిన సమావేశంలో తన తప్పు పై వివరణ ఇచ్చి క్షమాపణ చెప్పినప్పటికీ, కమిటీ మినిట్స్‌లో వాస్తవాలను వక్రీకరించి తనపై మళ్లీ చర్యలు తీసుకుని బహిష్కరించారని ఆయన విమర్శించారు. తనను నమ్మించి సంతకాలు తీసుకుని కోర్టులో ఉపయోగించడం కూడా తప్పని అన్నారు.ఈ ఘటనపై స్పందించిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక బహిష్కరణ, ఆలయ పూజల నిలిపివేత వంటి చర్యలు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. సంఘం పెద్దలకు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు హ్యూమన్ రైట్స్ అండగా ఉంటుందని, బాధ్యులను కోర్టులో నిలబెడతామని హెచ్చరించారు.ఈ వివాదంలో రాజకీయ ప్రభావం కూడా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాను టిడిపి కార్యకర్తనని, వైసీపీకి చెందిన నాయకుడిని వ్యతిరేకించినందుకే తనను లక్ష్యంగా చేసుకున్నారని సత్యనారాయణ ఆరోపించారు. స్థానిక నాయకులు కూడా న్యాయం చేయకపోవడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జిల్లా చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణిరావు, ఆఫీస్ సెక్రటరీ కే. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.మొత్తం ఘటనపై ప్రభుత్వం దృష్టి సారించి బాధితుడికి న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ డిమాండ్ చేసింది.



## జాన్వీ కపూర్ పెళ్లి వార్తలపై తండ్రి బోనీ కపూర్ స్పందన

ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్, వ్యాపారవేత్త శిఖర్ పహారియాల పెళ్లిపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి నిర్మాత బోనీ కపూర్ తెరదించారు. జాన్వీ ప్రస్తుతం పెళ్లి చేసుకునే ఉద్దేశంలో లేదని, వస్తున్న వార్తలన్నీ పుకార్లేనని ఆయన తేల్చి చెప్పారు. వీరిద్దరూ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో లేదా తిరుమల శ్రీవారి సన్నిధిలో వివాహం చేసుకోబోతున్నారంటూ కొంత కాలంగా నెట్టింట పెద్ద ఎత్తున వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఈ తరుణంలో బోనీ కపూర్ ఇచ్చిన క్లారిటీతో ఈ పుకార్లకు ప్రస్తుతానికి బ్రేక్ పడినట్లయింది. వ్యక్తిగత విషయాలను పక్కన పెడితే, జాన్వీ కపూర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నారు. ముఖ్యంగా టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో ఆమె బిజీగా గడుపుతున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన ఆమె నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది'పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా 2026 జూన్ నెలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. శిఖర్ పహారియాతో తనకున్న బంధం గురించి గతంలో మాట్లాడిన జాన్వీ, అతని ఉనికి తనకు ఎంతో ధైర్యాన్ని మరియు భద్రతను ఇస్తుందని ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఆమె తన పూర్తి దృష్టిని సినిమాలపైనే కేంద్రీకరించినట్లు ఆమె తండ్రి మాటలను బట్టి అర్థమవుతోంది.



## 45 డిగ్రీల ఎండలో విజయ్.. వారు ఈ సంగతి మిస్ అవుతుంటారు



ప్రముఖ నటుడు విజయ్ (Vijay) రాజకీయాల్లో ఓ సంచలనమైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు కొందరు సినీ ప్రముఖులు. తాజాగా శ్రియ (shriya saran) ఆసక్తికర విషయం చెప్పారు. తాము కలిసి నటించిన సినిమా షూటింగ్ రోజులను గుర్తుచేసుకుంటూ.. విజయ్ గెలవడంలో తనకు ఆశ్చర్యం లేదన్నారు. అభిమానులపై ఆయన చూపిన ప్రేమే గెలిపించదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. "ఓ వేసవిలో మా సినిమా షూటింగ్ జరిగింది. 45 డిగ్రీల ఉష్ణోగ్రత. బయట కాసేపు కూడా ఉండలేని పరిస్థితి. అలాంటి సమయంలో.. కొందరు అభిమానులు విజయ్‌ను కలిసి, ఫొటోలు దిగేందుకు మూవీ సెట్‌కు వచ్చారు. వారికి నో చెప్పకుండా.. కారవాన్ బయట నిల్చొని విజయ్ అందరితో కలిసి ఫొటోలు దిగారు. ఆయన తన ఇమేజ్‌ను పట్టించుకోరు. తన కోసం ఎంతో దూరం నుంచి ప్రయాణించి వచ్చారని, వారిని నిరాశపరచకూడదన్న ఉద్దేశంతోనే మండుటెండలో ఉన్నారు. రాజకీయ నాయకుడిగా విజయ్ ఎదుగుదలను విశ్లేషించే క్రమంలో పొలిటికల్ అనలిస్టులు ఈ విషయాన్ని మిస్ అవుతుంటారు. కానీ, ప్రజలు గుర్తుంచుకుంటారు. తనను చూడటానికి వచ్చిన వారికి అతను తిరిగి ఇచ్చే ప్రేమ అలాంటిది" "ఫిల్మ్ స్టార్‌ని విశ్వసించాలని తమిళనాడు ఓటర్లు ఎన్నికల రోజు తీసుకున్న నిర్ణయం కాదిది. ఆయన ప్రయాణాన్ని ఎన్నో ఏళ్లుగా చూస్తున్నారు. తెరపైనే కాదు.. తెర వెనుక ఆయన కృషినీ గమనిస్తున్నారు. ఆయన కష్టం గురించి వారికి తెలుసు. అందుకే ఆయన పట్ల అందరికీ గౌరవం, ప్రేమ. విజయ్ గొప్ప వక్త. ఆయన స్పీచ్‌లు ఆకర్షిస్తాయి. అక్కడే మనం ఆయన్ను నమ్ముతాం. పొలిటీషియన్‌గా విజయ్ మార్పు తీసుకొస్తారని ఆశిస్తున్నా" అని పేర్కొన్నారు. విజయ్- శ్రియ కలిసి నటించిన 'అళగియ తమిళ్ మగన్' 2007లో విడుదలైంది.

సినిమా



## నితిన్ కొత్త సినిమా మొదలైంది.. హీరోయిన్, దర్శకుడు వీరే!

యంగ్ హీరో నితిన్ తన కొత్త సినిమాను నేడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ఈ చిత్రం రూపొందనుంది. హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమాలతో ఈ ప్రాజెక్ట్‌ను వైభవంగా మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి చిత్ర యూనిట్ సభ్యులు హాజరయ్యారు. ఈ సినిమాతో సోము నర్రి అనే కొత్త దర్శకుడు టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. నితిన్ సరసన 'అశోకవనంలో అర్జున కళ్యాణం' ఫేమ్ రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందించనున్నారు. ప్రస్తుతం ప్రారంభోత్సవం జరుపుకున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ఈ నెల రెండో వారం నుంచి మొదలుపెట్టాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. వరుస విజయాలతో జోరుమీదున్న సితార సంస్థ, ఈ చిత్రంతో నితిన్‌కు ఒక మంచి కమర్షియల్ హిట్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. త్వరలోనే సినిమా టైటిల్, ఇతర నటీనటుల పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.

## వైరల్ అవుతున్న త్రిష పోస్ట్

నటి త్రిష పుట్టినరోజు వేడుకలు, ఆమె తాజా సోషల్ మీడియా పోస్టులు ప్రస్తుతం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సోమవారం తన పుట్టినరోజును పురస్కరించుకుని అభిమానులు, సినీ ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలపడంపై త్రిష తాజాగా స్పందించారు. తనపై చూపిస్తున్న అపారమైన ప్రేమకు ధన్యవాదాలు తెలుపుతూ, ఇంతటి ఆదరణ పొందినందుకు ఎంతో సంతోషంగా ఉన్నానని ఆమె తన ఇన్‌స్టా స్టోరీలో ఒక ప్రత్యేక నోట్‌ను పంచుకున్నారు. తిరుమల తనకు అత్యంత ఇష్టమైన ప్రదేశమని ఆమె పేర్కొన్నారు. త్రిష షేర్ చేసిన తిరుమల వీడియోలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు, త్రిష పుట్టినరోజు సందర్భంగా పలువురు సెలబ్రిటీలు చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. నటి రాధిక, వరలక్ష్మి శరత్‌కుమార్, ఛార్మి, మంచు లక్ష్మి వంటి వారు ఆమెకు విషెస్ తెలుపుతూ, ఈ ఏడాది పుట్టినరోజు ఆమెకు ఒక అద్భుతమైన కానుకను ఇచ్చిందని, ఇది ఆమె జీవితంలో చిరస్థాయిలో నిలిచిపోతుందని పేర్కొన్నారు.








## 'లెనిన్'.. ఆసక్తిగా భాగ్యశ్రీ స్పెషల్ పోస్టర్

'లెనిన్'లో అఖిల్‌తో కలిసి సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. అఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. నేడు భాగ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ఓ స్పెషల్ పోస్టర్‌తో ఆమెకు శుభాకాంక్షలు తెలిపింది. ఈ సినిమాలో ఆమె భారతి అనే పాత్రలో అలరించనున్నారు. తాజాగా పంచుకున్న పోస్టర్‌లో ఆమె పౌరాణిక లుక్‌లో రాచరికపు దుస్తులు, భారీ ఆభరణాలు ధరించి కనిపించారు. తీక్షణమైన చూపులతో ఉన్న ఈ పోస్టర్ చూస్తుంటే ఆమె పాత్ర చాలా శక్తిమంతంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఈ సినిమా వాయిదా పడనుందంటూ వార్తలు రాగా నాగార్జున తన పోస్ట్‌తో వాటిని ఖండించారు. అనుకున్న తేదీ ప్రకారం జూన్ 26న ఈ సినిమా విడుదల కానున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో కొత్త అఖిల్‌ను చూస్తారని హామీ ఇచ్చారు. తాను ఫస్ట్ కట్ చూశానని అది చూశాకే నమ్మకంతో చెబుతున్నానన్నారు. చిత్తూరు నేపథ్యంలో సాగే కథ ఇది. బలమైన భావోద్వేగాలు, ఆసక్తిని రేకెత్తించే కథనంతో ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచేలా 'లెనిన్' చిత్రం రూపుదిద్దుకొంటోంది.

## దేవిశ్రీకి జోడీగా మృణాల్ ఠాకూర్!

సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ప్రధాన పాత్రలో 'బలగం' ఫేం వేణు ఎల్దండి తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఎల్లమ్మ'. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఓ తాజా అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కథానాయికగా మృణాల్ ఠాకూర్ నటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో దేవిశ్రీకి జోడీగా సాయి పల్లవి, కీర్తి సురేశ్ నటిస్తారని జోరుగా ప్రచారం జరిగింది. ఇప్పుడు తెర పైకి మృణాల్ పేరు వచ్చింది. ప్రస్తుతం మేకర్స్ ఆమెతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఒకవేళ ఆమె ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, సినిమాపై అంచనాలు మరింత పెరుగుతాయి. మొదట 'ఎల్లమ్మ'లో హీరోలుగా నాని, నితిన్ పేర్లు వినిపించినప్పటికీ, చివరికి ఈ విభిన్నమైన పాత్ర కోసం డీఎస్పీని ఎంపిక చేశారు. ఈ సినిమాకు దేవిశ్రీనే స్వరాలు అందిస్తున్నారు. ఇప్పటికే సంక్రాంతికి విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచింది. త్వరలోనే ఇందులోని హీరోయిన్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది.





# మధుర పరిమళాల మనోహరం!

**ప్రకృతి ఒడిలో వికసించే పూలలో కొన్ని కేవలం అందాన్ని ఇస్తే, మరికొన్ని మధురమైన సుగంధాన్ని వెదజల్లుతాయి. కానీ, ఈ రెండింటినీ రంగరించుకున్న అద్భుతమైన తీగ మొక్క 'హనీసకల్'.**







హనీసకల్ అనగానే మనకు గుర్తొచ్చేది దాని విలక్షణమైన పూల ఆకారం. గొట్టం ఆకారంలో ఉండే ఈ పూలు గుత్తులు గుత్తులుగా పూస్తాయి. ఈ పూల అడుగు భాగంలో ఉండే మకరందం అత్యంత తీపిగా ఉండటం వల్ల దీనికి 'హనీసకల్' అనే పేరు వచ్చింది. పూలు... తెలుపు, పసుపు, ఎరుపు, పింక్ నారింజ రంగులలో విచ్చుకుంటాయి. ఈ పూల తీపి వాసన సీతాకోకచిలుకలను, తేనెటీగలను హమ్మింగ్ బర్డ్స్‌ను ఆకర్షిస్తుంది. సువాసనలు వెదజల్లే ఈ పూలలో కొన్ని రకాలు... సాయంత్రం వేళల్లో మరింత గాఢమైన సుగంధాన్ని విడుదల చేస్తాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 180 రకాల జాతుల్ని కలిగిన హనీసకల్ మొక్కది వేల ఏళ్ల చరిత్ర. ప్రాచీన చైనా వైద్య శాస్త్రంలో దీన్ని కీలకంగా వాడతారు. ముఖ్యంగా శరీరాన్ని చల్లబరచడానికీ, విష పదార్థాలను బయటకు పంపడానికీ ఉపయోగిస్తారట. బ్రిటన్‌లో విక్టోరియన్ కాలంలో ఈ పూలను ప్రేమకు, విశ్వాసానికి చిహ్నంగా, పెళ్లిలో వధువు ఈ పూలను పెట్టుకోవడం శుభసూచకంగానూ భావించేవారట. అందుకేనేమో... షేక్స్‌పియర్ వంటి ప్రముఖ కవుల రచనల్లో ఈ పూల ప్రస్తావన ఎక్కువగా కనిపిస్తుంది.

**తేమ అవసరమే కానీ...**

ఈ మొక్కకు రోజుకు కనీసం 6 నుంచి 8 గంటల పాటు ఎండ అవసరం. ఎండ తక్కువైతే పూలు తక్కువగా పూస్తాయి. నీరు నిల్వ ఉండని సారవంతమైన నేలలు దీనికి అనుకూలం. ఇవి తీగ జాతి మొక్కలు కాబట్టి, పాకడానికి గోడలు, ఫెన్సింగ్ లేదా ట్రెల్లీస్ వంటి ఆధారాల్ని కల్పించాలి. మొక్క నాటిన కొత్తలో క్రమం తప్పకుండా నీరు పెట్టాలి. ఎదిగిన తర్వాత నేల పైపొర ఆరిపోయినప్పుడు మాత్రమే నీరు పోయాలి. వేర్ల దగ్గర తేమ ఉండాలి కానీ నీరు నిలిచిపోకూడదు. శీతకాలం చివరలో లేదా వసంతకాలం మొదట్లో మొక్కను కత్తిరించాలి. ఎండిపోయిన






కొమ్మలను తొలగించడం వల్ల కొత్త చిగుళ్లు వచ్చి పూలు ఎక్కువగా పూస్తాయి. ఏడాదికి రెండుసార్లు కంపోస్ట్ లేదా స్లోరిలీజింగ్ ఫెర్టిలైజర్లను అందించాలి. ఈ మొక్కకు పిండి నల్లి, తెల్లదోమ, బూజు తెగులు వంటివి వచ్చే అవకాశం ఉంది. వీటిని దూరం చేయడానికి ఫంగిసైడ్‌తో పాటు వేపనూనె పిచికారీ చేయవచ్చు. దానికంటే ముందుగా వ్యాధిసోకిన కొమ్మలు, ఆకులను కత్తిరించి దూరంగా పారేయడం మంచిది. ఈ జాగ్రత్తలతో మొక్క ఆరోగ్యంగా నిండుగా పూస్తుంది.

# చెమట పడితే మంచిదేనట!

**వేసవిలో వేడికి తట్టుకోలేక శరీరం చెమటలు పట్టడం సహజమే! అయితే ఇలా చెమటలు రావడం వల్ల చిరాగ్గా, అసౌకర్యంగా అనిపిస్తుంటుంది. దీంతో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లను ఆశ్రయిస్తుంటాం. నిజానికి శరీరం నుంచి చెమట బయటికి రాకుండా ఎప్పుడూ ఇలా చల్లటి వాతావరణంలో గడపడం కంటే.. కాస్త చెమట పట్టనివ్వడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి..**



**వడదెబ్బ తగలకుండా..!**

ఎండాకాలంలో కాసేపు బయట గడిపినా, అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల వడదెబ్బ తగులుతుంటుంది. అయితే చెమటలు పట్టడం వల్ల వడదెబ్బ నుంచి కొంతవరకు రక్షణ పొందచ్చంటున్నారు నిపుణులు. అదెలాగంటే.. చెమట మన శరీరానికి సహజసిద్ధమైన కూలింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. ఎండ వేడి శరీరంలోకి వెళ్లకుండా చెమట అడ్డుపడుతుంది. తద్వారా శరీరంలో ఉష్ణోగ్రతలు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. ఇక ఈ కాలంలో వడదెబ్బ నుంచి రక్షణ పొందాలంటే.. ద్రవాహారం ఎక్కువగా తీసుకోవడం, శరీరానికి చలువ చేసే పదార్థాల్ని తీసుకోవడమూ ముఖ్యమే అంటున్నారు నిపుణులు.

**రోగనిరోధక శక్తికి!**

స్వేద గ్రంథులు విడుదల చేసే చెమట రోగనిరోధక శక్తినీ పెంచుతుందని ఓ అధ్యయనంలో తేలింది. ఇందుకు స్వేద గ్రంథుల్లో ఉండే యాంటీమైక్రోబియల్ పెప్టైడ్లే కారణమట! ఇవి వ్యాధులకు కారణమయ్యే క్రిములతో పోరాడి.. సహజ రక్షణ కల్పిస్తాయి అంటున్నారు నిపుణులు.

**ఇవి కూడా!**

* వ్యాయామం చేసే క్రమంలో చెమట పడుతుంది. తద్వారా శరీరం చల్లబడడంతో పాటు ఎండార్ఫిన్లూ విడుదలవుతాయి. ఫలితంగా శారీరక నొప్పులు, ఒత్తిళ్లు తగ్గి ప్రశాంతంగా ఉండచ్చు అంటున్నారు నిపుణులు.
* శరీరం చెమట పట్టినప్పుడు చర్మ గ్రంథులు తెరుచుకుంటాయి. తద్వారా చర్మ రంధ్రాల్లో గాలి బాగా ఆడుతుంది. అలాగే శరీరంలోని మలినాలూ చెమట రూపంలో బయటికి వచ్చేస్తాయి. వీటివల్ల చర్మం ఎప్పటికప్పుడు శుభ్రపడుతుందట.

గమనిక : అయితే ఇలా చెమట పట్టడం మంచిదే అయినా.. ఎక్కువసేపు ఇలాగే ఉండడం వల్ల చర్మ ఆరోగ్యం దెబ్బతింటుంది. వాతావరణంలోని దుమ్ముధూళి చెమటతో కలిసి చర్మ రంధ్రాల్లోకి చేరడం వల్ల మొటిమలు, మచ్చలు ఏర్పడతాయి. కాబట్టి చెమట పట్టిన వెంటనే స్నానం చేయడం మంచిదంటున్నారు నిపుణులు.

# వేసవి తాపాన్ని తగ్గించే జల్ జీరా!

ఎండా కాలం వచ్చిందంటే చాలు దాహంతో అల్లాడిపోతుంటాం. ఈ సమయంలో కృత్రిమమైన కూల్ డ్రింక్స్, సోడాలను తాగే బదులు ఓ గ్లాస్ జల్ జీరా తాగి చూడండి. ఇది దాహం తీర్చడమే కాదు... మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. ముఖ్యంగా ఇందులోని జీలకర్ర జీర్ణ రసాల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే శరీరానికి అవసరమైన ఇనుమూ అందుతుంది. పీరియడ్స్ సమయంలో వచ్చే పొత్తికడుపు నొప్పి, తిమ్మిర్ల నుంచి ఈ పానీయం ఉపశమనం కలిగిస్తుంది. ఇక, ఇందులోని నల్ల ఉప్పు... శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లను అందిస్తుంది. అందుకే, ఎండలో తిరిగి ఇంటికి రాగానే ఒక గ్లాసు జల్ జీరా తాగి చూడండి. ఆ అలసట తక్షణమే మాయమవుతుంది. వేయించిన జీలకర్ర, కొద్దిగా అల్లం ముక్క, పుదీనా ఆకులు, పచ్చిమిర్చి (అవసరమైతే) కలిపి మెత్తగా రుబ్బాలి. ఈ మిశ్రమాన్ని చల్లని నీటిలో కలిపి, తగినంత నల్ల ఉప్పు, ఆమ్‌చూర్ పొడి, నిమ్మరసం కలపాలి. చివరగా కొద్దిగా బూందీ చల్లుకుంటే సరి. రుచికరమైన జల్ జీరా తయారైనట్లే. సహజసిద్ధమైన ఈ పానీయం పెయిన్‌కిల్లర్‌లానూ పనిచేస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా తక్కువ కెలోరీలు ఉండి, ఆకలిని నియంత్రించడంలో సహాయపడటం వల్ల బరువు తగ్గాలనుకునే మహిళలకు మంచి ఎంపిక.





# ఇలా... ప్రకృతికి చేరువగా!

**అపార్ట్‌మెంట్లలో ప్రతి చదరపు అడుగూ విలువైనదే. ఆయా గదుల్ని వినియోగం పరంగా ప్రత్యేకంగా మార్పులు చేసుకోలేం కానీ, బాల్కనీ అందుకు మినహాయింపు. అందుకే దీన్ని ఎలా తీర్చిదిద్దుతున్నామనేది ముఖ్యం. ప్రకృతికీ, పచ్చదనానికీ చేరువయ్యేందుకు ఇదో దగ్గర మార్గం. అందుకోసం ఏం చేయాలంటే...**

కాసేపు ఎండ పట్టడం, తీరిగ్గా కూర్చొని కప్పు కాఫీ తాగడం, ధ్యానం చేసుకోవడం... అన్నింటికీ ఒకటే చోటు... బాల్కనీ. చూశారా ఇది ఎంత ముఖ్యమైందో! అందుకే దీన్ని చిన్నపాటి పార్కుగా మార్చేయాలి. అప్పుడే ప్రకృతిలోకి వెళ్లాలనుకున్నప్పుడల్లా అక్కడ కాసేపు కూర్చొని సేదతీరొచ్చు.

* నిలువుగా పెరిగే మొక్కలకు ప్రాధాన్యం ఇవ్వండి. అవి పాకేందుకు వీలుగా ఏర్పాట్లుచేయాలి. ఇవి గాలిని శుద్ధి చేస్తాయి. అలాగే ఎండ నుంచి ఉపశమనం కలిగిస్తాయి.
* తరచూ మార్చాల్సిన పనిలేకుండా ఎండలూ, వర్షాలకు తట్టుకునే మెటీరియల్‌ని అక్కడ ఉపయోగించాలి. అందుకు గట్టి కుండీలు, మెటల్‌తో చేసిన వస్తువులు ఎంచుకోవడం మేలు.
* ఇన్విజబుల్ నెట్టింగ్ బార్‌ని ఉపయోగించి పావురాలను దూరం పెట్టండి. అక్కడ కూర్చునేందుకు ప్రత్యేకంగా చిన్న సైజు కుర్చీల్ని వినియోగించండి.
* చీకటిపడ్డాక పెద్ద లైట్లు కాకుండా చిన్న సోలార్ లాంతర్లు వాడండి. వాటిని మొక్కల మధ్యన ఉంచితే ఇంకా మంచిది.

# తాండూర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు భరోసా కార్యక్రమం

* **రైతు భీమా పథకం, ఈ నామ్ 2.0 నమోదు పై ప్రభుత్వం ఫోకస్... రైతులు నమోదు తప్పనిసరి**
* **ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతులకు కీలక మార్గదర్శకాలు**





తాండూరు, మే 6 (భారత శక్తి) : ప్రజా పాలన ప్రగతిప్రణాళికలో భాగంగా వికారాబాద్ జిల్లాలో రైతుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు వ్యవసాయ శాఖ అధికారులు. ఈ క్రమంలో వికారాబాద్ జిల్లాలోనీ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ అయిన తాండూర్వ్యవసాయ మార్కెట్ కమిటీఆధ్వర్యం లోరైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగారైతు భీమా పథకం, కేంద్ర ప్రభుత్వం 2.0లో భాగంగా ఈనం 2.0 లో రైతుల నమోదు ప్రక్రియ పై రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం వికారాబాద్ జిల్లాలోని తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు రైతు భీమా పథకం, మరియు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ నామ్ 2.0 గురించి వివరించారు. రైతుల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో నమోదు చేసుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. అర్హులైన ప్రతి రైతు ఈ పథకంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.

**అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ**

గ్రేడ్2 కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతుల పంట క్రయవిక్రయాల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ నామ్ పద్ధతిలో ఇప్పుడు కొత్తగా 2.0 లో భాగంగా ఈ నామ్ లో కొత్త నిబంధనలు అమలు చేస్తుందని అన్నారు."రైతులందరూ రైతు భీమా పథకం అలాగే 2.0లో నమోదు చేసుకుని ప్రభుత్వ భద్రతా ప్రయోజనాలు పొందాలనీ తెలిపారు. ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోకూడదనీ పేర్కొన్నారు.ఆలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో అవగాహన పెరగడంతో పాటు పథకాలపై మంచి స్పందన లభించిందనీ అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అధికారులు మరింతగా గ్రామస్థాయికి తీసుకెళ్తామని తెలిపారు.రైతుల అభివృద్ధి కోసం చేపడుతున్న ఈ కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు హబీబ్, సత్య కుమార్, మరియు సహాయ సూపర్వైజర్ ఎం సిద్ధమ్మ, మరియు వెంకటమ్మ, రవి మార్కెట్ కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు




# శాతవాహన విశ్వవిద్యాలయం పీడీసీ ఫలితాల విడుదల

జగిత్యాల, మే 6(భారత శక్తి ప్రతినిధి): శాతవాహన విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థ అయిన శ్రీ లక్ష్మీనరసింహ సంస్కృతాంధ్ర కళాశాల (నైట్ కాలేజ్) ఫ్రీ డిగ్రీ కోర్సు (తెలుగు ) ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను , వేములవాడ శ్రీ రాజరాజేశ్వర సంస్కృత కళాశాలకు సంబంధించిన ఎంట్రన్స్ పీడీసీ సంస్కృతం ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను శాతవాహన విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సురేష్ కుమార్ బుధవారం విడుదల చేసారని విద్యార్థులు తమ ఫలితాలను శాతవాహన విశ్వవిద్యాలయం అధికారిక వెబ్ సైట్ లో పొందవచ్చని శ్రీ లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర కళాశాల ప్రిన్సిపల్ డా. గుంపుల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహ సంస్కృతాంధ్ర కళాశాల (నైట్ కాలేజ్) లో ఫ్రీ డిగ్రీ కోర్సు ప్రథమ సంవత్సరంలో 99 శాతం, ద్వితీయ సంవత్సరంలో 100 శాతం మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు . ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ సంగనభట్ల రామకిష్టయ్య , ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ప్రభాకర్ అభినందించారు. ఇదిలా ఉండగా, బి.ఏ. లాంగ్వేజెస్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దోస్త్ మాధ్యమం ద్వారా పరిమిత సీట్లకు అడ్మిషన్లు కొనసాగుతున్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్ల వివరాల కోసం కళాశాలలో లేదా 94413 14805 నెంబరు లో సంప్రదించాలని కోరారు.

# కేటీఆర్ ఓ 420.. బండి సంజయ్ ఓ పిట్టల దొర

**: పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



హైదరాబాద్, మే 6(భారత శక్తి ప్రతినిధి): కేటీఆర్ ఓ 420గా మారి దొంగల బ్యాచ్‌కు ముఠా నాయకుడిగా వ్యవహరిస్తున్నారు.. బండి సంజయ్ ఓ పిట్టల దొర మాదిరి ప్రవర్తిస్తున్నారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. మహేశ్ కుమార్ గౌడ్ బుధవారం మీడియాతో మాట్లాడారు. కేటీఆర్‌ది దొంగల బ్యాచ్. పాస్ పోర్ట్ కుంభకోణం మొదలుకొని భూముల కుంభకోణం వరకు కేటీఆర్ కుటుంబమే ఉంది. కేటీఆర్ నీ స్థాయి ఏంటి... నువ్వా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిని విమర్శించేది. ఉద్యమంలో దొంగచాటుగా వచ్చిచేరి..కేకే మహేందర్ రెడ్డి గొంతు కోశావు. యువతను మద్యానికి అలవాటు చేసి రాష్ట్ర భవిష్యత్‌ను బీఆర్ఎస్ నాశనం చేసిందని ధ్వజమెత్తారు. ఏం చేసారని ఒకే కుటుంబంలో ఉన్న వారందరికీ పదవులు. దలితుడిని ముఖ్యమంత్రి చేయకుంటే తల నరుక్కుంటా అన్నారు.. కేసీఆర్‌కు ఇప్పుడు తల ఉందా లేదా..? బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఆగడాలు ప్రజలు ఇంకా మర్చిపోలేదు కేటీఆర్. మాదకద్రవ్యాల ప్రభావంతో కేటీఆర్ ఇలా మాట్లాడుతున్నారనే అనుమానం ఉంది అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బండి సంజయ్ పిట్టల దొరలా మారిండు. సీబీఐకి కేసు అప్పగిస్తే పొడిచేస్తామన్నారు...6 నెలలుగా ఏం చేస్తున్నారు అని టీ పీసీసీ చీఫ్ నిలదీశారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు సమర శంఖం

* **ప్రభుత్వ వివక్షపై మండిపడ్డ జీహెచ్‌జే సొసైటీ**
* **సచివాలయ సమావేశానికి పిలవకపోవడంపై ఆగ్రహం..**
* **పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు**





హైదరాబాద్, మే 06 (భారత శక్తి) : జర్నలిస్టుల ఇళ్ల స్థలాల వ్యవహారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ (జీహెచ్‌జేహెచ్ ఎస్) ఆగ్రహం వ్యక్తం చేసింది. అర్హులైన జర్నలిస్టుల హక్కులను కాలరాస్తూ, ఉద్దేశపూర్వకంగా వివక్ష చూపుతున్నారని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ ధ్వజమెత్తారు. బుధవారం నిర్వహించిన ఒక ప్రకటనలో ప్రభుత్వ తీరును వారు తీవ్రంగా ఖండించారు.

**కుట్రపూరితంగానే దూరం!**

ఇళ్ల స్థలాల అంశంపై చర్చించేందుకు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఇటీవల నిర్వహించిన కీలక సమావేశానికి తమ సొసైటీని ఆహ్వానించకపోవడం వెనుక కుట్ర దాగి ఉందని వారు ఆరోపించారు. రాష్ట్రంలోని కేవలం నాలుగు సొసైటీల ప్రతినిధులను మాత్రమే పిలిచి, 1350 మంది సభ్యులున్న అతిపెద్ద సొసైటీని పక్కన పెట్టడం వెనుక ఉన్న శక్తులను ఎండగడతామని హెచ్చరించారు. 2008లో ఏర్పాటై, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టులతో కూడిన తమ సంస్థను విస్మరించడం బాధాకరమని పేర్కొన్నారు.

**వరుసగా ఇదే తీరు..**

గతంలోనూ మంత్రి పొంగులేటితో జరిగిన పలు భేటీలకు తమను పిలవలేదని, ఇది యాదృచ్ఛికం కాదని వారు స్పష్టం చేశారు. "రాష్ట్ర ప్రభుత్వం కేవలం కొన్ని వర్గాలకే ప్రాధాన్యమిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న జర్నలిస్టుల ప్రయోజనాలను దెబ్బతీస్తోంది. వివక్షాపూరిత వైఖరితో హక్కులను కాలరాయాలని చూస్తే చూస్తూ ఊరుకోం" అని స్పష్టం చేశారు.

**సమరానికి సై..**

సచివాలయంలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను నిశితంగా గమనిస్తున్నామని, త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని సోమయ్య, శ్రీనివాస్ తెలిపారు.

ప్రభుత్వ వైఖరి: కేవలం నాలుగు సొసైటీలకే ప్రాధాన్యతనిస్తూ పక్షపాత ధోరణి ప్రదర్శించడం.

* సభ్యుల సంఖ్య: 1350 మంది జర్నలిస్టుల ప్రయోజనాలను గాలికొదిలేయడం.
* హెచ్చరిక: హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై యుద్ధానికైనా సిద్ధం కావాలని సభ్యులకు పిలుపునిచ్చారు.

జర్నలిస్టుల సంక్షేమం పేరుతో పక్షపాతం చూపిస్తే సహించేది లేదని, తమ సభ్యుల ప్రయోజనాల కోసం ఎలాంటి ఆందోళనలకైనా వెనుకాడబోమని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మహిళా అధికారిణికే తప్పని వేధింపులు

* **దిల్‌సుఖ్‌నగర్ లో 'సుమతి' స్పెషల్ ఆపరేషన్!**
* **అర్ధరాత్రి రోడ్డుపైకి ఐపీఎస్ అధికారిణి.. అసభ్యంగా ప్రవర్తించిన 40 మంది పోకిరీల అరెస్ట్**



హైదరాబాద్ (దిల్‌సుఖ్‌నగర్): భారత శక్తి : నగర నడిబొడ్డున మహిళల భద్రత ఎంతటి దయనీయ స్థితిలో ఉందో చాటిచెప్పే ఉదంతం ఇది. సాక్షాత్తూ మల్కాజ్‌గిరి డీసీపీ (ఐపీఎస్ అధికారిణి) సుమతి గారే రంగంలోకి దిగి చేసిన సాహసోపేతమైన ఆపరేషన్, ఈ నగరంలోని 'చదువుకున్న' మృగాల అసలు స్వరూపాన్ని బయటపెట్టింది. అర్ధరాత్రి వేళ ఒంటరి మహిళ కనిపిస్తే కామపిశాచులు ఎలా విరుచుకుపడతారో ఈ ఘటన అద్దం పడుతోంది.

**సామాన్య మహిళగా రంగంలోకి..**

దిల్‌సుఖ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయన్న ఫిర్యాదులతో ఐపీఎస్ అధికారిణి సుమతి గారు వినూత్నంగా స్పందించారు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఎటువంటి సెక్యూరిటీ లేకుండా, సివిల్ డ్రస్సులో ఒక సాధారణ మహిళగా ఆమె రోడ్డుపై నిల్చున్నారు. రక్షణ కల్పించాల్సిన రక్షక భటులే కనుచూపు మేరలో లేని వేళ, అరాచక శక్తులు రెచ్చిపోయాయి.

* **వేధింపులు.. అసభ్య పదజాలం**


ఒంటరిగా ఉన్న ఆమెను చూసి బైకులపై వెళ్తున్న పోకిరీలు చుట్టుముట్టారు. "వస్తావా.. రేటెంత?" అంటూ అసభ్యంగా ప్రశ్నిస్తూ, వాహనాలు ఎక్కాలంటూ తీవ్రంగా వేధించారు. ఆమె ఐపీఎస్ అధికారిణి అన్న కనీస స్పృహ లేకుండా, మత్తులో ఉన్న ఆ చదువుకున్న 'చవటలు' సంస్కారం మరిచి ప్రవర్తించారు. తెల్లవారుజామున 3:30 గంటల వరకు సాగిన ఈ ఆపరేషన్‌లో సుమారు 40 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

* **నిద్రమత్తులో యంత్రాంగం..**

సుమారు మూడున్నర గంటల పాటు ఈ దారుణం జరుగుతున్నా, పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్ల సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. సామాన్య మహిళల రక్షణ విషయంలో క్షేత్రస్థాయి పోలీసులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో ఈ ఘటన నిరూపించింది. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారికి కూడా కౌన్సిలింగ్ ఇవ్వాలని స్థానిక మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

* **మత్తులో యువత.. హాస్టళ్లలో సోదాలు**

పట్టుబడ్డ వారిలో అత్యధికులు చుట్టుపక్కల ఉండే విద్యార్థులు, ఉద్యోగులే కావడం ఆందోళన కలిగిస్తోంది. గంజాయి, మద్యం మత్తులో వీరు ఈ వికృత చేష్టలకు పాల్పడినట్లు సమాచారం. ఈ



క్రమంలోనే పరిసరాల్లోని హాస్టళ్లలో ఉంటున్న వారి వివరాలు, గుర్తింపు కార్డులను పోలీసులు సేకరించారు.

* నేడు జరగాల్సిన హాస్టల్ యజమానుల అత్యవసర సమావేశం అనివార్య కారణాల వల్ల రద్దయినట్లు అధికారులు వెల్లడించారు.
* ఐపీఎస్ స్థాయి అధికారిణికే ఇటువంటి పరిస్థితి ఎదురైతే, అత్యవసర పనుల మీద అర్ధరాత్రి బయటకు వచ్చే సామాన్య మహిళల పరిస్థితి ఏమిటి? ఇప్పటికైనా నైట్ పెట్రోలింగ్‌ను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రి కావడం మన ఖర్మ : కల్వకుంట్ల కవిత




హైదరాబాద్, మే 6(భారత శక్తి ప్రతినిధి): రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టటంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా ఫెయిల్ అయ్యిందంటూ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కవిత ఆరోపించారు. ఫీజుల దోపిడీ నియంత్రణకు ఈ నెలలోనే చట్టం తేవాలని ఆమె డిమాండ్ చేశారు. హైదరాబాద్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య ఫీజుల నియంత్రణ అనే అంశంపై సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో ఆమె పాల్గొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో అవినీతి పై ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని తుంగలో తొక్కే కుట్రలను వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని నియంత్రించాల్సిన ముఖ్యమంత్రే ప్రైవేట్ విద్య సంస్థల ప్రారంభోత్సవాలకు వెళ్తూ వారిని ఎంకరేజ్ చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రే మన విద్యాశాఖ మంత్రి కావటం ఖర్మ అని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఈ నెలలోనే ఫీజు నియంత్రణ చట్టం తేవాలి**

ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని ఎట్టి పరిస్థితుల్లో అరికట్టాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఫీజు నియంత్రణ కోసం తక్షణమే చట్టం చేయాల్సిందేనని అన్నారు. ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా ఫీజు పెంపు లేకుండా జీవో జారీ చేయాలన్నారు. ఫీజుల పెంపు కారణంగా తల్లితండ్రులకు మే నెల పీడకల మాదిరిగా తయారైందన్నారు. తెలంగాణలో విద్య, వైద్యం కోసమే 60 నుంచి 70 శాతం వరకు వారి ఆదాయాన్ని ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తమ పిల్లలను బాగా చదివించాలన్న తల్లితండ్రుల వీక్ నెస్ ను ఆసరాగా చేసుకొని ప్రైవేట్ సంస్థలు అడ్డగోలుగా ఫీజులు పెంచుతున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రతి ప్రైవేట్ స్కూల్ లో దాదాపు 50 నుంచి 120 శాతం వరకు ఫీజులు పెంచుతున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని హెచ్చరించారు. త్వరలోనే తమతో కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేస్తామని చెప్పారు. తాము కొత్తగా ఏమీ అడగటం లేదని...రేవంత్ రెడ్డి సర్కార్ గతంలో ఇచ్చిన హామీలనే అడుగుతున్నామన్నారు.

# ప్రజలకు ఇబ్బంది వద్దు.. నా కాన్వాయ్‌ను ఆపండి: సీఎం

హైదరాబాద్, మే 6 (భారత శక్తి) : తన కాన్వాయ్ కోసం ప్రజలను ఇబ్బందిపెట్టడం సరికాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలో తన పర్యటనల సమయంలో సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. ప్రజలను రోడ్లపై గంటల తరబడి నిలబెట్టవద్దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఢిల్లీ వెళుతున్న క్రమంలో విమానాశ్రయం సమీపంలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. తాను వెళుతున్న క్రమంలో, ట్రాఫిక్ నిలిపివేయడంతో వాహనాలు పెద్ద ఎత్తున ఆగడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని అన్నారు. కాన్వాయ్ వెళ్లే దారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలను కూడా ఆపేసి ప్రజలను ఇబ్బంది పెట్టడమేమిటని ప్రశ్నించారు. అలా చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**డీజీపీ వీడియో కాన్ఫరెన్స్**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసు కమిషనర్లతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యపై ముఖ్యమంత్రి పదేపదే మాట్లాడుతున్నారని, ఇది సమస్య తీవ్రతను తెలియజేస్తోందని అన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పటిష్ఠం చేసేందుకు అడిషనల్ డీజీపీ ఆధ్వర్యంలో త్వరలోనే ట్రాఫిక్ బ్యూరో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించి విధివిధానాలను రూపొందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయకుండా సింగిల్ లైన్‌గా విభజించి వాహనాలను పంపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను ముందు సిద్ధం చేసుకోవాలని సూచించారు. విమానాశ్రయ పరిసర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## రైతు పోరు: సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

వరంగల్, మే 6 (భారత శక్తి) : వరంగల్ వేదికగా జరిగిన 'రైతు సంగ్రామ సదస్సు'లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని కొనియాడిన కేటీఆర్, ఇక్కడి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు. నాలుగేళ్ల క్రితం వరంగల్‌లో కాంగ్రెస్ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్' ఒక నయవంచన అని, అది కేవలం ఓట్ల కోసమే చేసిన 'కొంగజపం' అని ఆయన మండిపడ్డారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన 34 హామీలను గాలికొదిలేశారని, వంద రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులు నేడు అరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్‌ను ఒక బోగస్ చిత్తు కాగితంగా అభివర్ణించిన కేటీఆర్... ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మేళాలను 'దగా మేళాలు'గా సంబోధించారు. కేసీఆర్ హయాంలో ఎకరాకు రూ. 10 వేలు అందిస్తే, రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్.. నేడు కనీసం ఉన్న సౌకర్యాలను కూడా అందించలేకపోతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికి 69 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ రాష్ట్ర రైతు ప్రయోజనాల కోసం ఒక్క పైసా కూడా తీసుకురాలేదని ఆక్షేపించారు. రైతుల సహనాన్ని పరీక్షించవద్దని, వడ్ల కొనుగోళ్లలో జాప్యం జరిగితే కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో రైతులు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

## హైదరాబాద్ మెట్రో ఫేజ్ IIకు ఆమోదం తెలపండి

ఢిల్లీ, మే 6 (భారత శక్తి) : హైదరాబాద్ మెట్రో ఫేజ్ IIకు ఆమోదం తెలపాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్ II సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్ II, మెట్రో ఫేజ్ IIIపై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణీకుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రికి సీఎం వివరించారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్ II, ఫేజ్ III విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రో ఫేజ్ Iను ఎల్అండ్‌టీ MRHLను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని చెప్పారు. ప్రస్తుతం ఫేజ్ I ప్రభుత్వం పరిధిలో ఉండడంతో ఫేజ్ II, ఫేజ్ III విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్ IIలో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్ II ప్రాజెక్ట్‌ను భారత ప్రభుత్వం - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ - భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్ IIIగా చేపట్టాలని కోరారు. మెట్రో ఫేజ్ III కిసంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని వివరించారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పాపికొండల యాత్ర నిలిపివేత

రాజమహేంద్రవరం/పోలవరం, మే 06 (భారత శక్తి) : తెలుగు రాష్ట్రాల పర్యాటకులకు అధికారులు చేదువార్త చెప్పారు. గోదావరి నదిలో అత్యంత ఆదరణ పొందిన 'పాపికొండల విహారయాత్ర'ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జలవనరుల శాఖ ప్రకటించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురుస్తుండటంతో, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ యాత్రను రద్దు చేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడి, పర్యావరణం అనుకూలించిన తర్వాతే విహారయాత్రను పునరుద్ధరిస్తామని యంత్రాంగం వెల్లడించింది. యాత్ర పునఃప్రారంభానికి సంబంధించిన తదుపరి వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని, అప్పటివరకు పర్యాటకులు అధికారులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నదీ ప్రవాహంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## దీదీ మొండిపట్టు ఈసీ నోటిఫికేషన్

కోల్‌కతా, మే 6: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాజ్యాంగపరమైన ప్రక్రియలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్రంలో కొత్త శాసనసభ ఏర్పాటుకు సంబంధించి భారత ఎన్నికల సంఘం అధికారిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌ను అధికారులు గవర్నర్‌కు సమర్పించడంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ముగిసినట్లయింది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితా గవర్నర్ వద్దకు చేరడంతో, మెజారిటీ సాధించిన పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించే మార్గం సుగమమైంది. మరోవైపు, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించడంతో రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంది. అయితే ఈసీ తాజాగా విడుదల చేసిన 'కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ న్యూ అసెంబ్లీ' నోటిఫికేషన్ ఆమెకు ఊహించని షాక్‌గా మారింది. ఇప్పటికే మే 9వ తేదీన నూతన ప్రభుత్వం కొలువుదీరాలని బీజేపీ భావిస్తున్న తరుణంలో, ఈ నోటిఫికేషన్ విడుదల కావడం ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేసింది. అమిత్ షా వంటి అగ్రనేతల పర్యవేక్షణలో కొత్త ముఖ్యమంత్రి ఎంపిక, ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

## 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను నిలిపివేసిన ట్రంప్

వాషింగ్టన్, మే 6 : ఇరాన్‌తో చర్చల్లో పురోగతి సాధించామని, పాకిస్థాన్ వంటి దేశాల అభ్యర్థన మేరకు కీలక నిర్ణయం తీసుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. హర్మూజ్ జలసంధిలో అమెరికా నేతృత్వంలో చేపట్టిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆయన బుధవారం ప్రకటించారు. అయితే, ఇరాన్‌పై విధించిన దిగ్బంధనం మాత్రం పూర్తిస్థాయిలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ట్రంప్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఇరాన్‌తో తుది ఒప్పందం దిశగా గణనీయమైన పురోగతి సాధించాం. పాకిస్థాన్, ఇతర దేశాల అభ్యర్థన మేరకు 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' కింద నౌకల కదలికలను కొంతకాలం నిలిపివేయాలని నిర్ణయించాం. ఒప్పందం ఖరారవుతుందో లేదో చూసేందుకే ఈ విరామం" అని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు వైట్‌హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్, ఇటీవలి సైనిక చర్యల్లో ఇరాన్ నావికా, వైమానిక దళాలు పూర్తిగా దెబ్బతిన్నాయని వ్యాఖ్యానించారు. వారి సైనిక శక్తిని సర్వనాశనం చేశామని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోందని, అందుకే ఇరాన్ ఒప్పందం కోసం ముందుకు వస్తోందని ఆయన అన్నారు. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హర్మూజ్ జలసంధి తమ నియంత్రణలోనే ఉందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కూడా స్పష్టం చేశారు. ఇరాన్‌తో చర్చల ఫలితం వెలువడేంత వరకు ఈ తాత్కాలిక విరామం కొనసాగనుంది.

## మారువేషంలో సీపీ సుమతి పోకిరీలకు షాక్!

హైదరాబాద్, మే 6 (భారత శక్తి) : మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి. సుమతి ఆకతాయిల ఆగడాలపై ఉక్కుపాదం మోపారు. ఈవ్ టీజింగ్‌ను అరికట్టేందుకు తానే స్వయంగా రంగంలోకి దిగి, అర్ధరాత్రి ఓ బస్టాండ్‌లో సామాన్య మహిళగా నిలబడ్డారు. ఆమెను గుర్తుపట్టని పోకిరీలు వేధించడంతో, అక్కడే మాటువేసిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నిన్న అర్ధరాత్రి మల్కాజిగిరి పరిధిలోని ఓ బస్టాండ్‌కు సీపీ సుమతి ఒంటరిగా చేరుకున్నారు. ఆమె ఉన్నతాధికారి అని తెలియని సుమారు 40 మంది పోకిరీలు ఆమె చుట్టూ చేరారు. రకరకాల ప్రశ్నలతో ఇబ్బంది పెట్టారు. ఈ క్రమంలో సాధారణ మహిళలు ఎదుర్కొనే వేధింపులను ఆమె స్వయంగా అనుభవించారు. పట్టుబడిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులే ఉండటం ఆందోళన కలిగించే విషయం. ఆకతాయిల వేధింపులు శ్రుతి మించడంతో అక్కడికి చేరుకున్న ప్రత్యేక పోలీస్ బృందాలు వారిని అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం యువకులందరికీ కౌన్సెలింగ్ ఇచ్చి, భవిష్యత్తులో ఇలాంటి పనులకు పాల్పడవద్దని హెచ్చరించి పంపించారు. మహిళల భద్రత విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని సీపీ సుమతి ఈ ఆపరేషన్ ద్వారా స్పష్టమైన సంకేతాలు పంపారు.

## సీవీడ్ ఆదాయంపై ఎకనమిక్ మోడల్ సిద్ధం చేయండి

అమరావతి, మే 6 (భారత శక్తి) : రాష్ట్రంలోని సముద్ర నాచు ఉత్పత్తులు, విలువ జోడింపు తదితర అంశాల్లో మహిళలు ఆదాయాన్ని ఆర్జించేందుకు వీలుగా ఓ ఎకనామిక్ మోడల్ ను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతాల్లో సీవీడ్ ఫార్మింగ్ తో స్వయం సహాయ సంఘాల మహిళలు, మత్స్యకారులకు అదనపు ఆదాయాల కల్పనపై సీఎం సమీక్ష నిర్వహించారు. సీవీడ్ కల్టివేషన్ ద్వారా ఎస్‌హెచ్‌జీ మహిళల ఆదాయ మార్గాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఏపీలోని సముద్ర తీరప్రాంతాల్లో సీవీడ్ కల్టివేషన్‌కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు సెంట్రల్ సాల్ట్ మెరైన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్, సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తదితర సంస్థల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వర్చువల్ గా మాట్లాడారు. అమృతా విశ్వవిద్యాపీఠంతో కలిసి మహిళలకు సీవీడ్ కల్చర్ సాగుకు సంబంధించిన అంశాలపై ఓ నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. సీవీడ్ ద్వారా వచ్చే ఆదాయంపై ఓ ఎకనామిక్ మోడల్ ను సిద్ధం చేయాలని అన్నారు. రాష్ట్రంలోని సుదీర్ఘమైన తీరప్రాంతంలో సముద్ర నాచు సాగు ద్వారా మహిళలకు ఉపాధి కల్పించేలా వాణిజ్యస్థాయిలో ఉత్పత్తి వచ్చేలా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సీవీడ్ ద్వారా వివిధ ఉత్పత్తులు తయారు చేసేందుకు విలువ జోడించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాణిజ్యస్థాయిలో ఉత్పత్తి కోసం జాతీయ, అంతర్జాతీయ సంస్థలను కూడా సంప్రదించాలన్నారు. మెరైన్ ఉత్పత్తిగా సంపద సృష్టికి సీవీడ్ ఓ కీలకమైన ప్రత్యామ్నాయం అవుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫార్మా సహా, న్యూట్రాసిటికల్ ఉత్పత్తుల్లో ప్రధానమైన ముడిసరుకు గా ఈ సీవీడ్ అంతర్జాతీయ మార్కెట్ ను అందుకోవాలని సీఎం ఆకాంక్షించారు.

## విజయ్‌కు షాకిచ్చిన గవర్నర్.. ప్రభుత్వ ఏర్పాటుకు బ్రేక్

చెన్నై, మే 6 (భారత శక్తి) : తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైన టీవీకే అధినేత విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ నుంచి ప్రతికూల స్పందన ఎదురైంది. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన విజయ్‌కు, సంఖ్యాబలం విషయంలో స్పష్టమైన నిబంధనలను గవర్నర్ గుర్తుచేశారు. తగినంత మెజారిటీ లేనిదే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి ఇవ్వలేమని గవర్నర్ స్పష్టం చేయడంతో తమిళనాడులో రాజకీయ సస్పెన్స్ మరింత ముదిరింది. ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మ్యాజిక్ ఫిగర్ 118. అయితే ప్రస్తుత సమీకరణాల ప్రకారం టీవీకే బలం 108 సీట్లు (విజయ్ రెండు చోట్లా గెలవడంతో ఒక సీటుకు రాజీనామా చేయాల్సి ఉంటుంది. కాబట్టి నికరంగా 107). మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ బలం 5 సీట్లు. దీంతో మొత్తం బలం 112 అవుతుంది. ఈ క్రమంలో విజయ్ పార్టీకి మరో 6 మంది ఎమ్మెల్యేల అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టీవీకేకు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. విజయ్ గవర్నర్‌తో మాట్లాడుతూ, కాంగ్రెస్‌తో పాటు మరికొన్ని చిన్న పార్టీలు తమకు మద్దతు ఇస్తున్నాయని, ప్రమాణస్వీకారం తర్వాత అసెంబ్లీలో మెజారిటీ నిరూపించుకుంటానని వివరించారు. అయితే, ముందే 118 మంది సభ్యుల సంతకాలతో కూడిన మద్దతు లేఖ ఉంటేనే ఆహ్వానిస్తామని గవర్నర్ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. అన్నాడీఎంకే పార్టీకి ఉన్న 47 మంది ఎమ్మెల్యేలలో సీవీ షణ్ముగం నేతృత్వంలోని ఒక వర్గం (సుమారు 35 మంది) విజయ్‌కు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు, పీఎంకే (4), ఐయూఎంఎల్ (2), సీపీఐ (2), సీపీఎం (2) వంటి పార్టీల మద్దతు కూడగట్టడంపై టీవీకే నేతలు చర్చలు జరుపుతున్నారు. ప్రస్తుతానికి ఈ 6 మంది ఎమ్మెల్యేల కొరత తీరితే తప్ప విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం లేదు. మే 9న ప్రమాణస్వీకారం చేయాలని టీవీకే భావిస్తున్న తరుణంలో, వచ్చే 24 గంటలు అత్యంత కీలకంగా మారనున్నాయి.

## వేసవి క్రీడా శిబిరం ప్రారంభం



* **మీర్‌పేటలో క్రీడాకారుల సందడి : శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**

బడంగ్‌పేట, మే 6 (భారత శక్తి) : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక)లో భాగంగా బడంగ్‌పేట పరిధిలోని మీర్‌పేట ప్రభుత్వ మైదానంలో వేసవి క్రీడా శిబిరం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, టీయూఎఫ్ఐడీసీ (TUFIDC) చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

**క్రమశిక్షణతో రాణించాలి:**

ఈ సందర్భంగా అతిథులు క్రీడాకారులు, శిక్షకులతో మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ పొంది క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం మైదానంలోని క్రీడా సదుపాయాలను, వసతుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వారు స్వయంగా పరిశీలించారు.

**వివిధ విభాగాల్లో శిక్షణ**

ఈ వేసవి శిబిరంలో క్రీడాకారులకు కింది విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు:

జట్టు క్రీడలు: కబడ్డీ, క్రికెట్, ఖోఖో.

**ఆత్మరక్షణ విద్యలు:**

కరాటే.. అనుభవజ్ఞులైన శిక్షకుల (కోచ్‌ల) పర్యవేక్షణలో విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉప కమిషనర్ (డిప్యూటీ కమిషనర్) వి. సమ్మయ్య తెలిపారు.

**పాల్గొన్న అధికారులు:**

ఈ కార్యక్రమంలో క్రీడల తనిఖీ అధికారి (స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్) సంతోష్, సహాయ వైద్యాధికారి (AMOH) డాక్టర్ ప్రవీణ్, సహాయ ఇంజనీర్లు (AE) గంగాప్రసాద్, హరీష్, సౌజన్యతో పాటు ఇతర అధికారులు, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ పాత గ్రామంలో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

* **రూ. 1.78 కోట్లతో మౌలిక వసతుల కల్పన**
* **ప్రజల ఇబ్బందులు తొలగించడమే లక్ష్యం: మల్రెడ్డి రాంరెడ్డి.**

ఎల్బీనగర్, మే 6 (భారత శక్తి) : ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పాత గ్రామం (ఓల్డ్ విలేజ్) రూపురేఖలు మారనున్నాయి. ఈ ప్రాంతంలో నెలకొన్న రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ రూ. 1.78 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి పునాది వేశారు. మాజీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డిలతో కలిసి ఆయన పనులను ప్రారంభించారు.





**ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి:**

ఈ సందర్భంగా మల్రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. ఎల్బీనగర్ ప్రాంతంలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, నాణ్యతతో కూడిన సీసీ రోడ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

**నియోజకవర్గ అభివృద్ధికి కృషి:**

లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత డివిజన్ వ్యాప్తంగా భారీ నిధులతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, బస్తీలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**పాల్గొన్న ముఖ్యులు:**

ఈ కార్యక్రమంలో చంపాపేట్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, నాయకులు జానీ భాయ్, గణేష్‌గౌడ్, రవి చారి, సతీష్, సత్తి, గోపి, రాజేశ్వరి, వికాస్, ప్రకాష్ యాదవ్, శ్రీకాంత్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో బస్తీ వాసులు పాల్గొన్నారు.



## అకాల వర్షానికి 4 గురు రైతులు మృతి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 6 (భారత శక్తి) : అకాల వర్షాల నుండి పంటను కాపాడేందుకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన నలుగురు రైతులు. వివరాల లోకి వెళితే మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాల నుండి కొత్తూరు, గంపలపల్లి గ్రామాల్లోని కల్లాల్లో ఉన్న వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు వెళ్లిన 4 గురు రైతులు భారీ ఈదురు గాలులకు కల్లాల సమీపంలో ఉన్న గోడ కూలి మృతి చెందారు. మృతి చెందిన రైతులు గండరపు వెంకటేష్(24), తనుగుల అభిరామ్(22), నిల్కి లచ్చన్న(55), తనుగుల నాగరాజు(50)గా గుర్తింపు. మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పంట కొనుగోళ్లలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపు ధోరణి కారణంగానే నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారని తోటి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వృద్ధాశ్రమానికి 'అర్గానో' ఆసరా

* **ఆరు నెలలుగా నిత్యావసరాలు, మందుల పంపిణీ.. రూ. లక్షలతో మౌలిక వసతుల కల్పన**

వనస్థలిపురం, మే 6 (భారత శక్తి) : ఆదరణ కరువైన వృద్ధులకు అండగా నిలుస్తూ 'అర్గానో సాఫ్ట్‌వేర్' సంస్థ తన ఉదారతను చాటుకుంది. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వనస్థలిపురంలోని 'రెడీ టూ సర్వ్' వృద్ధాశ్రమానికి ఈ సంస్థ పెద్ద దిక్కుగా నిలుస్తోంది. కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా, సామాజిక స్పృహతో అభాగ్యులకు భరోసా కల్పిస్తూ ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోంది.

**ప్రతి నెలా నిత్యావసరాల పంపిణీ**

గత ఆరు నెలలుగా ఈ వృద్ధాశ్రమానికి అర్గానో సంస్థ క్రమం తప్పకుండా సాయం అందిస్తోంది. ఆశ్రమవాసుల అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన కిరాణా సరుకులు, అత్యవసర మందులను ప్రతి నెలా అందజేస్తోంది. తద్వారా వృద్ధుల కనీస అవసరాలు తీరడమే కాకుండా వారికి ఆరోగ్య భద్రత చేకూరుతోంది.

* **భారీ నిధులతో వసతుల మెరుగుదల:**

> నెలవారీ సాయంతో పాటు ఆశ్రమంలో మౌలిక వసతుల కల్పనకు అర్గానో యాజమాన్యం లక్షలాది రూపాయలు వెచ్చించింది. నిర్వాహకుల అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించి ఆశ్రమ రూపురేఖలను మార్చింది.



> శీతల గాలి: ఎండాకాలం దృష్ట్యా వృద్ధులకు ఉక్కపోత నుంచి ఉపశమనం కలిగించేందుకు ఎయిర్ కూలర్లను ఏర్పాటు చేసింది.

> తాగునీరు: స్వచ్ఛమైన నీటి కోసం అధునాతన వాటర్ డిస్పెన్సర్లను సమకూర్చింది.

> "వృద్ధుల సౌకర్యం, ఆరోగ్యం, ఆనందమే మా సంస్థ సేవా కార్యక్రమాల ప్రధాన లక్ష్యం."

> మధుసూదన్ సెరి, ఎండీ, అర్గానో సాఫ్ట్‌వేర్ ఇండియా

* **కృతజ్ఞతలు తెలిపిన నిర్వాహకులు:**

తమ ఆశ్రమానికి అడిగిన వెంటనే స్పందించి వసతులు కల్పించిన అర్గానో సంస్థకు 'రెడీ టూ సర్వ్' నిర్వాహకుడు పెద్ది శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ సంస్థలు ఇలా సామాజిక బాధ్యతతో ముందుకు వస్తే నిస్సహాయ స్థితిలో ఉన్న ఎంతోమంది అభాగ్యులకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. అర్గానో చూపుతున్న ఈ చొరవ ఇతర సంస్థలకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.



### ఇచ్చిన మాట ప్రకారం

## విద్యార్థులకు కొత్త బట్టల బహుమతి

ఎల్బీనగర్, మే 06 (భారత శక్తి): ఆర్కేపురం చిత్రా లే అవుట్ లోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులు పదవ తరగతిలో 90% పైన మార్కులు సాధించిన పి గోపి,వి.మహేష్ ఎమ్. శ్రీవర్ లకు కొత్తపేట లక్ష్మి నగర్ కు చెందిన ఉప్పలపాటి రాజశేఖర్ కొత్త బట్టలను బహుకరించడం జరిగింది. అలాగే 70, 80 % సాధించిన విద్యార్థుల అందరికీ కూడా కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ లో 90% పైన మార్కులు సాధించిన విద్యార్థులకు కొత్త బట్టలు ఇచ్చిన సమయంలో అన్ని పరీక్షలలో 90% సాధించిన విద్యార్థులకు కొత్త బట్టలు బహుమతిగా ఇస్తామని మాట ఇచ్చానని, ఆ మాట ప్రకారం ఈ రోజు పదవ తరగతి విద్యార్థులకు నూతన వస్త్రాలు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ అధ్యక్షులు మార్గం రాజేష్,కేవిఎస్ హనుమాన్, గృహ విద్యార్థులు పాల్గొన్నారు.



సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్మాణ్ ఘాట్ చౌరస్తాలో సీఐ ఎన్. శ్రీశైలం ఆధ్వర్యంలో ఎస్ఐ మారయ్య, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు..


ఎల్బీనగర్,మే 06 (భారత శక్తి):

## మే 24 న ఎల్బీనగర్ ఎస్ కే గార్డెన్ లో బీసీ ప్రభంజనం

* **తెలంగాణ బీసీ ప్రభంజనం**
* **కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ**

ఎల్బీనగర్, మే 06 (భారత శక్తి ): జనాభా దామాషా ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు యాభై శాతానికి పైగా రిజర్వేషన్లు కేటాయించాలని బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మన్సురాబాద్ డివిజన్లో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, చట్టసభల్లో అవకాశం లేకపోవడంతో అర్హతలు ఉండి కూడా చాలా మంది బీసీ నేతలు అగ్రవర్ణాల వారితో పోటీ పడలేక పోతున్నారని, జనరల్ స్థానాల్లో బీసీలు పోటీ చేయడానికి సాహసం చేయకపోవడంతో మెజారిటీ స్థానాల్లో అన్ని ప్రధాన పార్టీలు అగ్రవర్ణాల వారికే టిక్కెట్లు కేటాయిస్తున్నారని ఆయన వివరించారు. జనాభాలో 65 నుంచి 70 శాతం ఉన్న బీసీలకు అన్ని పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి కనీసం చట్టసభల్లో పోటీ చేయడానికి రిజర్వుడు స్థానాలు ఉన్నాయని సత్యనారాయణ తెలిపారు. కొంతమేరకు అయినా ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు చట్టసభల్లో వెళ్లడానికి రిజర్వుడు స్థానాలు అవకాశం కల్పిస్తున్నాయని, పెరుగుతున్న జనాభా ప్రాతిపదికన ఇప్పుడున్న ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాలు కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలు లేవని కనీసం కార్పొరేషన్ ఎన్నికల్లో అయిన బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

* **బీసీ ప్రభంజనం సృష్టిస్తోంది తెలంగాణ బీసీ ప్రభంజనం సమన్వయకర్త జాల కిషన్**



తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ వంటి రాజధాని మహా హైదరాబాద్ కార్పొరేషన్ మూడు కార్పోరేషన్లు అయ్యాయని బీసీ ప్రభంజనం సమన్వయకర్త టియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు జాల కిషన్ తెలిపారు. ఈ మూడు కార్పోరేషన్ల ఎన్నికల్లో బీసీలకు యాభై శాతానికి పైగా రిజర్వేషన్లు కేటాయించాలని, ప్రభుత్వం ఇచ్చిన జనాభా లెక్కల ప్రకారమే మూడు వందల డివిజన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధతపై అన్ని పార్టీలు సహకరించాలని కిషన్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు యాభై శాతానికి పైగా రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీసీ ప్రభంజనం నిర్వహిస్తున్నట్లు కిషన్ తెలిపారు. మే 24 న ఆదివారం ఉదయం పది గంటలకు ఎల్బీనగర్ ఎస్ కే గార్డెన్ లో బీసీ ప్రభంజనం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ ప్రభంజనం సభకు అన్ని రాజకీయ పార్టీల నుంచి అఖిల పక్ష బీసీ నాయకులు, బీసీ విద్యావంతులు, మేధావులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొంటారని ఆయన వివరించారు. బీసీ ప్రభంజనం సభకు మద్దతుగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన నాయకులు దళిత సంఘాలు కూడా పాల్గొంటారని ఆయన తెలిపారు. రాజకీయ చైతన్యం అధికంగా ఉండే ఎల్బీనగర్ ప్రాంతంలో బీసీ ప్రభంజనం తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

* **తెలంగాణ ఉద్యమంలో బీసీల ప్రాణ త్యాగం : తెలంగాణ వెంకన్న**

తెలంగాణ ఉద్యమంలో బీసీల త్యాగంతో రాష్ట్ర సాధన సాధ్యమైందని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న అన్నారు. బీసీ ప్రభంజనం సభకు తెలంగాణ వెంకన్న ఈ సందర్భంగా మద్దతు ప్రకటించారు. ఎల్బీనగర్ కేంద్రంగా సాగిన మలిదశ ఉద్యమంలో బీసీ వర్గానికి చెందిన శ్రీకాంత్ చారి, సిరిపురం యాదయ్యల ప్రాణ త్యాగంతో తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. రాజ్యాధికారానికి దూరంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని వెంకన్న అభిప్రాయపడ్డారు. ఎల్బీనగర్ లో జరిగే బీసీ ప్రభంజనం సభ నిజంగానే తెలంగాణలో ప్రభంజనం సృష్టిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు బొంగు వెంకటేష్‌గౌడ్, శ్యామ్ యాదవ్, ఉపేంద్ర యాదవ్, తానాజీ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ఈ ప్రభంజనం సభకు దళిత గిరిజన బీసీ సంఘాలు రాజకీయాలకు అతీతంగా తరలి రావాలని బీసీ ప్రభంజనం నాయకులు విజ్ఞప్తి చేశారు.

## రైతుల్లో అయోమయం కలిగించేలా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం: మంత్రి

జగిత్యాల, మే 6(భారత శక్తి ప్రతినిధి): ధాన్యం కొనుగోళ్లపై రైతుల్లో అయోమయం కలిగించేలా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంతో రాద్ధాంతం చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు, దిగుబడిపై భారత రాష్ట్ర సమితి అసత్య ప్రచారం చేస్తోందన్నారు. అసెంబ్లీ, లోక్‌సభ, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ ఆ పార్టీ నేతలకు కనువిప్పు కలగడం లేదని ఉత్తమ్ విమర్శించారు. తెలంగాణలో దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి, కొనుగోళ్లు జరిగాయని మంత్రి చెప్పారు. ఈ రబీ సీజన్‌లో 67 లక్షల ఎకరాల్లో... 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వచ్చిందన్నారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా... 8,575 కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.2,310 కోట్లు చెల్లించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు రూ.21 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.